ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 104

విజయవాడ, అక్టోబరు 16, 1975 గురువారం

6 పేజీలు
25 పైసలు

రాజస్థాన్ గ్రామంలో సతీసహగమనం

జైపూర్, అక్టోబర్ 15—సికార్ జిల్లాలోని నీమ్-కా-థానాకు 20 కిలోమీటర్ల దూరంలోవున్న ముందా కాలా గ్రామంలో ఒక వృద్ధురాలు తన భర్త చితిపై సహగమనం చేసినది.

గత శనివారంనాడు జరిగిన ఈ సంఘటన సందర్భంలో ఇంతవరకు ఎనిమిది మందిని అరెస్టు చేశారు.

ఆల్విన్స్ రిఫ్రిజిరేటర్స్

నేడే కొని మీ ఇంటిని ఆనందమయంచేసుకోండి

మన్నిక ఎక్కువ – ఖర్చు తక్కువ
వివిధ కెపాసిటీలలో లభించును.

పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్,
(H.O.) లబ్బీపేట, విజయవాడ-10.

బ్రాంచీలు : వైజాగ్, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు & గుంటూరు

శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలపట్ల యుగోస్లావ్ ప్రధాని సంతృప్తి

ద్వైపాక్షిక సంబంధాలపై రెండు గంటల పాటు ఉభయ నాయకుల సమావేశం

ఉపఖండంలో సాధారణ స్థితి పునరుద్ధరణలో ఇండియా కృషికి శ్రీ బిజెడిక్ పూర్తి సమర్థన

న్యూఢిల్లీ, అక్టోబరు 15—ఇండియా, యుగోస్లావియా ప్రధానులు నేడు ఉభయ దేశాలకు అసక్తికరమైన ప్రధాన సమస్యల గురించి దాదాపు రెండు గంటలసేపు సాకల్యంగా చర్చలు జరిపారు.

ఈ సమావేశం అనంతరం యుగోస్లావ్ ప్రధాని శ్రీ జెమెల్ బిజెడిక్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాను భారత ప్రధానితో జరిపిన చర్చలు సంతృప్తికరంగా వున్నవని పేర్కొన్నారు.

చైనాతో సహా నాల్గు ఆసియా దేశాలలో తాను జరిపిన పర్యటన అనుభవాలను శ్రీ బిజెడిక్ భారత ప్రధానికి వివరించారు.

శ్రీ బిజెడిక్ చైనాలో దాదాపు వారం రోజులు గడిపారు. ఆయన చైనీస్ నాయకులతో సమగ్ర చర్చలు జరిపారు.

శ్రీమతి గాంధి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తన పర్యటన విశేషాలను శ్రీ బిజెడిక్ తనకు తెలిపిన జేనిన్టు ప్రకటించారు. ఉభయదేశాల మధ్య సంబంధాల గురించి తాము సంప్రతింపులు జరిపినట్టు శ్రీమతి గాంధి చెప్పారు.

వచ్చే సంవత్సరం కొలంబోలో జరగనున్న అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశం గురించి కూడా ఉభయ ప్రధానులు [illegible] చర్చించారు.

శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకేతో తాను జరిపిన చర్చలు గురించి శ్రీ బిజెడిక్ తనకు తెలియపరచినట్టు శ్రీమతి గాంధి ప్రకటించారు. శ్రీలంకలో జరిగిన కృషిపట్ల శ్రీ బిజెడిక్ తన సంతృప్తి వెల్లడించినట్టు శ్రీమతి గాంధి తెలియజేశారు.

ఉభయదేశాల ప్రధానులు సౌత్ బ్లాక్‌లోని శ్రీమతి గాంధి కార్యాలయంలో సలహాదారు లేకుండా దాదాపు 80 నిమిషాలసేపు చర్చలు జరిపారు. ఆ తర్వాత ఇరవై నిమిషాలసేపు జరిగిన ఉభయ దేశాల సభ్య ప్రతినిధివర్గాల సమావేశంలో కూడా వారు పాల్గొన్నారు.

భారత ప్రతినిధి వర్గంలో విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ వై.బి. చవాన్, వాణిజ్య మంత్రి శ్రీ డి.పి. ధరోపాధ్యాయ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో కార్యదర్శి శ్రీ వి.సి. త్రివేది, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్.పి. జైన్ సభ్యులుగా వున్నారు.

యుగోస్లావియా విదేశీ వాణిజ్య శాఖ ఫెడరల్ సెక్రటరీ ఎమిల్ లడ్‌విగర్, విదేశీ వ్యవహారాల కార్యదర్శి శ్రీ మిజ్లా మజ్‌సోవ్, ఇండియాలో యుగోస్లావ్ రాయబారి, ఇతర అధికారులు ఈ చర్చలలో శ్రీ బిజెడిక్‌కు తోడ్పడ్డారు.

శ్రీ బిజెడిక్ ఇదివరకే శ్రీలంక, ఉత్తర వియత్నాం, చైనా, పాకిస్థాన్‌లలో పర్యటించారు. ఆయన రేపు ఢిల్లీ నుంచి బయలుదేరి బెల్గ్రేడ్ వెడతారు.

శ్రీమతి గాంధి ఉపఖండం పరిస్థితిని శ్రీ బిజెడిక్‌కు వివరించారు. సాధారణ సంబంధాల పునరుద్ధరణకు ఇండియా చేస్తున్న కృషివల్ల శ్రీ బిజెడిక్ హర్షం ప్రకటించారు.

తర్వాత యుగోస్లావ్ ప్రధాని శ్రీ బిజెడిక్ గౌరవార్థం శ్రీమతి గాంధి విందు చేశారు.

యుగోస్లావ్ ప్రధాని బిజెడిక్

ఇండియా కృషికి యుగోస్లావియా సమర్థన

ఉపఖండంలో సాధారణ పరిస్థితి పునరుద్ధరణకు ఇండియా చేస్తున్న శాంతియుత కృషిని యుగోస్లావియా మనస్ఫూర్తితో బలపరుస్తున్నట్టు ప్రధాని శ్రీ బిజెడిక్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తన గౌరవార్థం ఏర్పాటు చేసిన విందు సందర్భంలో శ్రీ బిజెడిక్ ప్రసంగిస్తూ, ఏ రెండు దేశాలైనా తమ మధ్య ఉత్పన్నమైన సమస్యలను అస్యూలోక్యం, ఓత్తిడిలేకుండా శాంతియుత పద్ధతుల ద్వారా పరిష్కరించాకొనాలన్న విధానానికి తమ దేశం బద్ధురాలై వున్నట్టు ప్రకటించారు.

హిందూమహాసముద్రంలో అరబ్-ఇజ్రయిల్ అభాతంలో సంభవిస్తున్న "అవాంఛనీయ పరిణామాల"ను ఇండియా, ఇతర సముద్రతీర ప్రాంతం దేశాలు వ్యక్తపరుస్తున్న భయాందోళనలతో తమ దేశం పాలుపంచుకుంటున్నట్టు శ్రీ బిజెడిక్ ఉగ్గడించారు.

తక్కువ ఖర్చుతో ఉన్నత ప్రమాణాలుగలసినిమాలు

ఉత్తమ చిత్రాలకు బహుమతి ప్రదానోత్సవ సభలో నిర్మాతలకు పలువురి సూచన

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15—ఉత్తమ చలనచిత్రాలకు బహుమతులు ఇస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి ప్రశంసిస్తూ, ఇది ఉన్నత ప్రమాణాలు గల ఉన్నత ప్రమాణాలు గల చిత్రాలను నిర్మించవలసిన అవశ్యకత గురించి ప్రతిభావంతులైన యువకులను ప్రోత్స

(మిగతా 4 వ పేజీలో)

నిన్న లేడీ హైదర్ క్లబ్ ఆవరణలో జరిగింది.

ఈ సభలో ప్రసంగించిన కేంద్ర మంత్రి శ్రీ వి.సి. శుక్లా, రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎన్. చెంచులరెడ్డి ప్రభృతులు ఉన్నత ప్రమాణాలు గల చిత్రాలను నిర్మించవలసిన అవశ్యకత గురించి

బొంబాయి పి. సి. సి. అధ్యక్షుడు రజనీపటేల్ ద్వితీయ వివాహం

బొంబాయి, అక్టోబరు 15—బొంబాయి పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ రజనీ పటేల్ శ్రీమతి బబుల్‌భట్‌ను నిన్న రాత్రి ఇక్కడ వివాహమాడారు.

61 సంవత్సరాల వయసుకల శ్రీ రజనీ పటేల్‌కు పూర్వపు వివాహంలో ముగ్గురు పిల్లలు కలిగారు. శ్రీమతి భట్ వయసు 40 సంవత్సరాలు, ఆమెకు ఒక పుత్రుడు.

ఫోర్డ్‌తో రీయాగన్ పోటీచేసే అవకాశం

వాషింగ్టన్, అక్టోబర్ 15—రానున్న అమెరికా అధ్యక్ష ఎన్నికలలో రిపబ్లిక్ పార్టీ అభ్యర్థిత్వానికై ప్రెసిడెంట్ ఫోర్డ్‌లో కాలిఫోర్నియా గవర్నర్ రోనాల్డ్ రీయాగన్ పోటీ చేయడం సంభవనీయమన్న ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన జాన్ కానల్లీ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఉసితంపట్టి పోలీసు స్టేషన్‌కు చెందిన ఒక పోలీసు కానిస్టేబుల్ మద్యపానం నిషేధం చట్టాన్ని అతిక్రమించినందుకు అరెస్టు చేసినట్టు పత్రికల వార్త.

అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి

అమెరికన్, రష్యన్ ప్రొఫెసర్లు ఇద్దరికి ఉమ్మడిగా లభ్యం

స్టాక్‌హోమ్, అక్టోబర్ 15— అమెరికాలోని ఏల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ టాలింగ్ కూప్‌మాన్స్‌కు, సోవియెట్ ప్రొఫెసర్ లియొనిడ్ కాంటోరోవిచ్‌కు ఉమ్మడిగా అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి లభిస్తుంది.

69 వేల స్టర్లింగ్ పౌండ్లకల ఈ బహుమతి వారిద్దరికి చెరిసగం లభిస్తుంది.

అర్థశాస్త్రంలో పరిశోధనలు జరిపిన వారికొరకై స్వీడన్ కేంద్ర బ్యాంకు 1969 లో ఈ బహుమతి ఏర్పాటుచేసిన తర్వాత కమ్యూనిస్టు దేశాలకు చెందిన వారికి అది లభించడానికి ఇదే ప్రథమం. "అరుదుగా లభించే వనరులను గరిష్ఠ ప్రయోజనాలు కలిగేరీతిలో కేటాయించవచ్చునే అర్థశాస్త్ర మౌలిక సమస్యపై విశ్లేషణకే సాధారణ సూత్రీకరణలను, మెరుగైన పద్ధతులను" పేర్కొనడం జరిపిన పరిశోధనలలో వారిద్దరు రూపొందించారని ఈ బహుమతులను నిర్ణయించే రాయల్ సైన్స్ అకాడమీ ప్రకటన పేర్కొంటున్నది.

63 సంవత్సరాల వయసుకల డాక్టర్ కాంటరోవిచ్ సోవియెట్ అర్థశాస్త్ర పరిశోధనలో గణిత శాస్త్ర విధానానికి చెందినవారు. సోవియెట్ అధికప్రాధాన్యాన్ని ఏ విధంగా పెంచగల్గవో చెప్పడానికి "బైనర్ ప్రోగ్రామింగ్" ద్వారా ఆయన ప్రవేశించారు.

కొన్ని తరహాల సామర్థ్యం పెంపుదల ప్రాతిపదికపై, గరిష్ఠ ధరల నిర్ణయాలకు సంబంధించి ముఖ్యమైన సూత్రీకరణలు చేయవచ్చునని డాక్టర్ కూప్‌మాన్స్ రుజువుచేశారు. ఆయన వయసు 65 సంవత్సరాలు.

లోకం తీరు

"కొంతమంది పత్రికలు స్టాకు లేదని నెనగనూనె దాచిపెట్టారట!"

"పాపం రేపు దీపావళికి ప్రమిదల కోసం దాచిపెట్టారేమో!"

విఖ్యాత శిల్పి రాయ్‌చౌధురి కాలధర్మం

కలకత్తా, అక్టోబరు 15— విఖ్యాత శిల్పి శ్రీ దేవీప్రసాద్‌రాయ్ చౌధురి నేటి వేకువ జామున ఇక్కడ ఒక ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయసు 77 సంవత్సరాలు.

క్వాసకోసం, గుండెనొప్పి తీవ్రంగా రావడంతో గత ఆదివారం రాత్రి ఆయనను కలకత్తా మెడికల్ రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చారు. ఆయన పత్ని ఇక్కడే వున్నారు. కాని పుత్రుడు అమెరికాలో వున్నాడు.

1920 నుంచి 29 సంవత్సరాలపాటు ఆయన మద్రాసులోని ప్రభుత్వ లలిత కళల శిక్షణ సంస్థకు ప్రిన్సిపాల్‌గా పని చేశారు. 1950లో యునెస్కో బోర్డులో ఏర్పాటుచేసిన లలితకళా సదస్సుకు ఆయన అధ్యక్షుడుగా, డైరెక్టర్‌గా వ్యవహరించారు.

1958 లో పద్మభూషణ్ బిరుదుతో సత్కారం పొందిన శ్రీ చౌధురి ఎన్ని సంవత్సరాలపాటు లలితకళా అకాడమీ అధ్యక్షుడుగా వున్నారు.

ఆయన బృహత్తరమైన సామూహిక కాంస్య శిల్పాలను ఎన్నో సృష్టించారు.

పార్లమెంట్‌లోని "అమర వీరుల స్మారక చిహ్నం", మద్రాసులోని 'శ్రమవిజయం', న్యూఢిల్లీ జాతీయ మ్యూజియమ్‌లోని "లయ", త్రివేంద్రంలోని "దేవాలయ ప్రవేశ ప్రకటన" అనే కళా ఖండాలు ఆయన సృష్టించిన వాటిలో ముఖ్యమైనవి.

ఏలేటికి వరద

వేలాది ఎకరాల మునక

పెద్దాపురం, అక్టోబరు 15—మొన్న కురిసిన అధిక వర్షాలకు ఏలేరు పొంగి తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురంతాలూకా తిరువతి, దివిలి, తాటిపర్తి, వీరవరం, ముకుందాపురం, రాజులపాలెం, చంద్రమూపర్తి పిఠాపురం తాలూకాలోని వేలాది ఎకరాలు పరిసరాల నీట మునిగిపోయినవి.

అనేక గ్రామాలలో హరిజనవాడలు దెబ్బ తిన్నాయి.

వెంటనే ప్రభుత్వం సహాయం చేయవలసిన, ఏలేరు రిజర్వాయరును నిర్మించవలసిన శాసనసభ్యులు శ్రీ పంతం పద్మనాభం విజ్ఞప్తిచేశారు.

భూకమతాలపై జిల్లాకు ఒకటి చొప్పున 21 అపిలేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు

వచ్చే జనవరినుంచి మిగులు భూమి పంపిణీ: రెవిన్యూ మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15—రాష్ట్రంలో భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం కింద నియమించిన ట్రిబ్యునల్స్ చేసిన నిర్ణయాలపై దాఖలైన అప్పీలు పిటిషన్‌లను పరిష్కరించడానికి జిల్లాకు ఒకటిచొప్పున 21 అప్పిలేట్ ట్రిబ్యునల్స్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఏర్పాటుచేసింది.

రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నే డిక్కడ పత్రికా విలేకరులకు ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రతి అప్పిలేట్ ట్రిబ్యునల్‌లోను అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి, జిల్లా కలెక్టర్ పరిపాలన అసిస్టెంట్ సభ్యులుగా వుంటారని ఆయన ప్రకటించారు.

భూస్వాములు దాఖలుచేసిన 4 వేల లక్షల డిక్లరేషన్‌లను పరిశీలించడానికి నియమించిన ట్రిబ్యునల్స్ సంఖ్యను 65 నుంచి 75 వరకు పెంచినట్టు ఆయన తెలియజేశారు.

వచ్చే జూన్‌వరకు అన్ని డిక్లరేషన్‌లను పరిశీలించడాన్ని పూర్తిచేయగలమని అన్నట్టు శ్రీ నరసారెడ్డి తెలిపారు.

వచ్చే జనవరినుంచి పేద ప్రజలకు మిగులు భూములు పంపిణీ ప్రారంభం కాగలదని సూచించారు.

తమ భూకమతాల వివరాలను తెల్పుతూ డిక్లరేషన్‌లు దాఖలు చేయనందుకు భూస్వాములకు 92 వేల నోటీసులు పంపినట్టు, ఇప్పటికి 16,734 డిక్లరేషన్‌లను ట్రిబ్యునల్స్ పరిశీలించినట్టు, అందులో 771 కేసుల విషయంలో మిగులు భూములు వున్నవని కనుగొన్నట్టు, ఈ కమతాలలో 11,300 ఎకరాల మిగులు భూమి లభించగలదని నిర్ణయించినట్టు మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రకటించారు.

దివ్యజ్ఞాన సమితి అంతర్జాతీయ సంస్థ అధ్యక్షుడు శ్రీ జాన్ బి.ఎస్. కాట్స్ తమ సమితి శతవార్షికోత్సవాల సందర్భంగా ప్రపంచ పర్యటన జరిపే నిమిత్తం అక్టోబర్ 14 వ తేదీన ఐయదు దేశాలు వెళ్ళినట్టు మద్రాసు వార్త.

రూపాయి డ్రాఫ్టుతో లక్ష కైంకర్యాలకి విఫలప్రయత్నం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15—అదిలాబాద్ జిల్లా నిర్మల్‌లోని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌కు గురువారం లక్ష రూపాయల మేరకు మోసం చేయుటకు విఫలయత్నం చేసి తప్పించుకొనిపోయిన సంఘటన ఒకటి నేడు తెలియవచ్చింది.

పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం భూపతి అనిశేషయ్య నాయుడు అనే వ్యక్తి నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వున్న బ్యాంకి శాఖలో ఒక రూపాయకు మాత్రమే డిమాండ్ డ్రాఫ్టు తీసుకొని నిర్మల్‌కు పోయి, అక్కడి బ్యాంకి శాఖలో లక్ష రూపాయలకు లెక్క ఇచ్చి డబ్బు ఇవ్వవలసిందిగా కోరడట.

బ్యాంకు ఉద్యోగులకు అనుమానం వచ్చి కొన్ని అక్షేపణలు తెలుపగా గుట్టు రట్టవుతుందని తెలిసి నిందితుడు పారిపోయినట్టు తెలుస్తున్నది.

వర్ధమాన దేశాల వ్యవహారాలలో ఇతర దేశాల జోక్యం

—శ్రీమతి గాంధి నిశిత విమర్శ

న్యూఢిల్లీ, అక్టోబరు 15— వర్ధమాన దేశాల వ్యవహారాలలో ఐయిటి దేశాలు జోక్యం చేసుకునే ధోరణిని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు తీవ్రంగా ఖండించి, తమ దేశాలలో విదేశాల జోక్యాలను, ఇనికిని వర్ధమాన దేశాలు బహిరంగంగా ఖండించాలని ఉద్బోధించారు.

వర్ధమాన దేశాలలో అంతరంగికమైన హడావుడులు ఏవి వచ్చినా అవి ఆయా దేశాల ప్రజలు విజ్ఞప్తించిన విధంగానే ఉండాలి కాని, ఐయిటిదేశాల అవసరాలు, రాజకీయ వ్యూహాలద్వారా మాత్రం ఉండరాదని ఆమె అన్నారు.

యుగోస్లావియా ప్రధాని బిజెడిక్ గౌరవార్థం నేడు చేసిన విందులో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ 'వర్ధమాన దేశాలన్నింటికి బైటిదేశాల జోక్యం ఏదో రూపంలో అనుభవంలోకి వచ్చే ఉంటుంది. ఒక్కొక్కప్పుడు అది బహిరంగంగానే కన్పిస్తుంది. కాని అనేక సందర్భాలలో

(మిగతా 4వ పేజీలో)

రాష్ట్రంలో సినిమా పరిశ్రమాభివృద్ధికి శాయశక్తులా కేంద్రం సహాయం

హైదరాబాద్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థకు ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ శుక్లా హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 15 — రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థకు విన్న విజయదశమి పర్వదినాన కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి శ్రీ విద్యాచరణ శుక్లా లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం చేశారు.

తెలుగుగడ్డపై తెలుగు చలన చిత్ర పరిశ్రమకు గట్టి పునాది ఏర్పరచేటట్టు చేయడానికి గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి పరితంగా విన్న ఈ సంస్థ ఆవిర్భవించింది. పాల్కె అవార్డు పొందిన శ్రీ బి.ఎన్. రెడ్డి మాటలలో చెప్పాలంటే "ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు చలనచిత్ర పరిశ్రమ స్వర్ణయుగానికి ఇది నాంది".

రవీంద్ర భారతిలో ఏర్పాటుచేసిన ఉత్సవంలో ఈ సంస్థకు కేంద్ర మంత్రి శ్రీ వి. సి. శుక్లా ప్రారంభోత్సవంచేస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి కేంద్రప్రభుత్వం శాయశక్తులా సహాయం చేయగలదని రాష్ట్ర ప్రభుత్వానికి హామీ నిచ్చారు.

రాష్ట్రంలో అధికసంఖ్యలో-848-థియేటర్లు కలవని, ఇది సినిమా పరిశ్రమ అభివృద్ధికి బాగా తోడ్పడగలదని శ్రీ శుక్లా అన్నారు.

ప్రాంతీయ సినిమాలకు కేంద్రం తగిన సంతం కలర్ ఫిలిమ్ సరఫరాచేయలేక పోతున్నదని మంత్రి అంగీకరించారు. కలర్ ఫిల్మ్‌లకు ప్రపంచవ్యాప్తంగా గిరాకీ కలదని, దూరదృష్టవల్ల ఇది ఒక విషవలయంలో చిక్కుకొని పోయినదని పేర్కొంటూ, ఈ విషవలయాన్ని ఛేదించడానికి చర్యలు గైకొనగలమని ఆయన హామీనిచ్చారు.

అంతర్జాతీయ ప్రమాణాలుగల సినిమాలను నిర్మించాలని, అలాంటి చిత్రాలను నిర్మించినప్పుడు ప్రపంచం మార్కెట్‌లో ప్రాంతీయ సినిమాలకు తగు వాటా లభించగలదని తాను విశ్వసిస్తున్నానని శ్రీ శుక్లా చెప్పారు.

చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి కొత్త థియేటర్ల నిర్మాణం అవసరమని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఈ విషయమై ఎవరూ తగుశ్రద్ధ గైకొనలేదని కూడా ఆయన చెప్పారు. దేనిపరితంగా ఇంత సువిశాలమైన దేశంలో 7800 పర్మనెంట్ థియేటర్లు, 2200 టూరింగ్ సినిమాలు కలవని, ఈ దేశానికి ఇవి సరిపోవని ఆయన అన్నారు.

థియేటర్ల నిర్మాణాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించాలని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర రేడియో సమాచార శాఖ పూర్తి సహకారం లభించగలదని మంత్రి హామీ ఇచ్చారు.

చలన చిత్ర ఆర్థిక సహాయ సంస్థ గురించి మంత్రి ప్రస్తావిస్తూ అది ఇప్పటివరకు విజయవంతం కాలేదని ఆయన అన్నారు.

అయితే అది దేశంలో మంచి ప్రమాణాలు గల చలన చిత్రాలను నిర్మించడానికి తోడ్పడిందని ఆయన చెప్పారు.

సత్యజిత్‌రాయ్ నిర్మించిన చలన చిత్రాలను తెలుగులోకి తర్జుమా చేసిన తెలుగు సబ్‌టైటిల్స్‌లో ప్రదర్శించిన గ్రామీణ ప్రాంతాలలో బాగా పాపులర్ కాగలవని శ్రీ శుక్లా అన్నారు.

ఉన్నత ప్రమాణాలుగల చిత్రాలు వ్యాపారపరంగా జయప్రదంకావన్న వాదనలను ఆయన ఖండిస్తూ, ఆంధ్ర చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ ఇందుకు తగువర్యలు గైకొనాలని శ్రీ శుక్లా సూచించారు.

ముఖ్యమంత్రి ప్రసంగం

ఈ సభకు అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మాట్లాడుతూ రాష్ట్రంలో చలన చిత్ర పరిశ్రమ నెలకొనడానికి ఎంతో కొలదుంచి జరుగుతున్న కృషి ఈ నాటికి ఫలించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో రెండు కొత్త స్టుడియోల నిర్మాణం జరుగుతున్న దని చెబుతూ, పాత స్టుడియోలు రెండూ మూతపడకుండా తాను చూడగలనని ఆయన హామీనిచ్చారు.

రాష్ట్రంలో వినోదపు పన్ను క్రింద వసూలు చేస్తున్న మొత్తంలో ఎంత శాతం చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ వారు పెట్టుబడిగా పుండగలదని ఆయన అన్నారు. ప్రస్తుతం అది 70 నుంచి 80 లక్షలవరకు వుంటుందని, రానున్న సంవత్సరాలలో ఇది నూరు లక్షలు కాగలదని ఆయన అన్నారు.

నిర్మాణంలోవున్న రెండు కొత్త స్టుడియోలకు ఋణాలు మంజూరుచేశామని ముఖ్యమంత్రి చెప్పారు.

కర్ణాటక చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ నాలుగు థియేటర్లను నిర్మించడం మినహా ఏమీ చేయలేదని తాను భావిస్తున్నానని, ఆంధ్ర చలన చిత్ర పరిశ్రమాభివృద్ధిసంస్థ అంతకంటె ఎక్కువచేయగలదని తాను ఆశిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ పి. రంగారెడ్డి ప్రసంగం

రాష్ట్ర ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ పీతల రంగారెడ్డి ప్రసంగిస్తూ, రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి, మద్రాసు నుంచి చలనచిత్రాల నిర్మాత లను ఆకర్షించడానికి గత 11 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం గైకొన్న చర్యలను వివరించారు.

ఆంధ్రులు, రాష్ట్రంలో నిర్మించిన సినిమాలను చక్కటి, గ్రాండియోస్ నిర్మాణానికి ఇక్కడ సహకరించి, సౌకర్యాలు కల్పించినా, రాష్ట్రంలో సినిమా పరిశ్రమ కూడా అంచెలంచెలుగా అభివృద్ధి చెందలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి, దానిలో సంబంధం కలవారంతా సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేస్తూ, చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థకు శ్రీ పి.యస్. రెడ్డి ప్రధాన సలహాదారుగా వుండాలని కోరారు.

థియేటర్ల నిర్మాణం, చిన్న పట్టణాలలో నాటక శాలలను నిర్మించడం ఈ సంస్థ ఆశయాలలో కొన్ని అని ఆయన అన్నారు.

తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఏడాదికి 80 సినిమాలు నిర్మిస్తూ ఇండియాలో హిందీ తర్వాత స్థానం సంపాదించినప్పటికీ, సాంకేతికంగాను, నాణ్యతలోను ఎంతో

(మిగతా 2 వ పేజీలో)

దేవాలయ భూముల కౌలుపై గరిష్ఠ పరిమితి

అయిదు ఎకరాల మాగాణి, లేదా పది ఎకరాల మెట్టకు మించకుండా తరలో ఆర్డినెన్సు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 15—దేవాలయాల భూములు కౌలుదారులకు కూడా గరిష్ఠ పరిమితి విధించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నేడు చెప్పడింది.

ఆయన నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ దేవాలయాల భూములను కౌలుకు తీసుకొన్న వ్యక్తికి సొంతభూమికూడా వున్నపక్షంలో ఈ కౌలుభూమి, సొంతభూమి కూడుకుతాల పరిమితిలోపల వున్నదానికి మించరాదని ఆయన తెలియచేశారు.

దేవాలయాలు, ముస్లిం పవిత్రసంస్థల అధీనంలో రాష్ట్రంలో 80 వేల ఎకరాల మాగాణి, మూడు లక్షల ఎకరాల మెట్ట భూమి వుంది.

ప్రభుత్వం గైకొన్న ఈ నిర్ణయానికి విరుద్ధంగావున్న ప్రస్తుత కౌలుదారుడు కట్టుబడే విషయం కూడా ప్రభుత్వ పరిశీలనలో వుందని శ్రీ నరసారెడ్డి తెలియచేశారు.

దేవాలయాలు, ముస్లిం పవిత్రసంస్థల అధీనంలో దేవాలయాలు దూరంగాను, నిరుపయోగంగాను పడివున్న భూములను అమ్మివేయవలసిందిగా ప్రస్తుత కౌలుదారులకు ప్రభుత్వం సూచించినదనీ, అమ్మకాల పన్ను వచ్చే వడ్డీలు, ద్యాంకులలో చేయడంగాని, భవనాలు మొదలైన అస్తులను గాని కొనుగోలు చేయడమనేవి సంతో ఇచ్చినట్టు ఆయన వెల్లడించారు.

శ్రీ కె. ఎల్. మిత్రా మృతి

అలహాబాద్, అక్టోబరు 15— ఉత్తర ప్రదేశ్ మాజీ అడ్వకేట్-జనరల్ శ్రీ కె. ఎల్. మిత్రా నిన్నటివరకు ఇక్కడ మరణించారు. ఈయన వయస్సు 74 సంవత్సరాలు. అయిదుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేసిన నిన్న న్యూఢిల్లీలో సమావేశమై శ్రీ మిత్రావ్యవహరించిన సంతాపం ప్రకటిస్తూ తీర్మానించారు.

ఏలూరు జిల్లాలో ఎర్రచెరువు

ఏలూరు జిల్లాలోని ఎర్రచెరువు పేరు ఒక రాయితో ఎర్. టి. సి. బస్సు డీలాగా ఒకరు మరణించినట్టు, అయిదుగురు గాయపడినట్టు బెంగుళూరు వార్త.



కె.వెంకటరామయ్య రచన రవిరాజ్ కంబైన్స్

అక్టోబర్ 24 ఎడుపల

సంతానం-సౌభాగ్యం

రఘురామ థియేటర్ విజయవాడ

1975 అక్టోబర్ 16 గురువారం	1975 అక్టోబర్ 17 శుక్రవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ ద్వాదశి: రా॥ 8-18 శతభిషం: రా॥ 8-28 వర్జ్యం: రా॥ 3-40 నుంచి 5-28 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ త్రయో: తెల్ల 5-52 పూర్వా: రా॥ 11-28 వర్జ్యం: లేదు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

"కేరళ తరహా ఏర్పాటు"

కాశ్మీర్‌లో షేక్ అబ్దుల్లా అధికారానికి వచ్చిన తర్వాత అక్కడ కాంగ్రెసు భవిష్యత్తు ఏమిటన్నది ఒక సమస్య అయింది. ఇప్పుడు ఈ సమస్య అందరికీ సంతృప్తికరంగా పరిష్కారం కావడం ముదావహం.

కేంద్ర ప్రభుత్వానికీ, షేక్ అబ్దుల్లాకు కడచిన ఫిబ్రవరిలో ఒప్పందం కుదిరింది. దాని ఫలితంగా ఆయన తిరిగి అధికారానికి వచ్చారు. అధికారపక్షమైన కాంగ్రెసు ఆయనను పూర్తిగా బలపరుస్తున్నది. ఈ పరిణామం తర్వాత, ఇంతకాలం కాంగ్రెసుకు ప్రతిద్వంద్విగా వ్యవహరిస్తున్న ప్లెబిసైట్ ఫ్రంట్ కాశ్మీర్‌లో స్థానంలేదు. అందువల్లనే అది తనను తాను రద్దు చేసుకున్నది.

కాని, దాని స్థానంలో పూర్వపు జాతీయ మహాసభను మీర్జా అఫ్జల్‌బేగ్ అధ్యక్షుడుగా షేక్ అబ్దుల్లా పునరుద్ధరించారు. కాంగ్రెసు సభ్యులతోపాటు దీని సభ్యులు కూడా ప్రస్తుతపు కాశ్మీర్ మంత్రివర్గంలో వున్నారు. అందువల్ల కాశ్మీర్‌లో అధికారపక్షాలు రెండైనాయి. అయితే, కాంగ్రెస్ బలపరచనిదే ఈ మంత్రివర్గానికి మనుగడే లేదు.

ఈ వైరుధ్యాన్ని తొలగించడానికి జాతీయ మహాసభలో కాంగ్రెసు విలీనం కావాలని షేక్ అబ్దుల్లా ఆహ్వానించారు. కాని, కాంగ్రెసు ఇరవై ఏళ్ళుగా కాశ్మీర్‌లో వేళ్ళూని, బలంగా వున్న పార్టీ. పైగా అది అఖిల భారత కాంగ్రెసు సంస్థలో అంతర్భాగం. అందువల్ల కాంగ్రెసు తనను తాను రద్దు చేసుకోవడానికి ఇష్టపడ లేదు.

ఇందుకు బదులు జాతీయ మహాసభనే రద్దుచేసి దాన్ని కాంగ్రెసులో కలిపివేయాలని కాంగ్రెసు నాయకులు కోరారు. కాని, జాతీయ మహాసభ దేశ స్వాతంత్ర్య సమరంలో, కాశ్మీర్ విమోచన పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన సంస్థ. అందువల్ల దాన్ని రద్దు చేయడానికి షేక్ అబ్దుల్లా ఇష్టపడడం లేదు.

ఇప్పుడు ప్రధాని శ్రీమతి గాంధి కాశ్మీర్ సందర్శన సందర్భంగా, షేక్ అబ్దుల్లాతో ఆమె చర్చల ఫలితంగా ఈ ప్రతిష్టంభన తొలగిపోయింది. కేరళలో ఏర్పాటును పోలిన దానికి ఉభయులు అంగీకరించడం వల్ల ఇది సాధ్యమైంది.

కేరళలో పెద్ద పార్టీ కాంగ్రెసు. అయినా, దానికి శాసనసభలో మెజారిటీ లేనందున మిశ్రమ మంత్రివర్గాన్ని ఏర్పరచవలసి వచ్చింది. ఈ మిశ్రమ మంత్రివర్గానికి కమ్యూనిస్టు పార్టి నాయకత్వం వహిస్తున్నది. మిశ్రమ మంత్రివర్గం పాల్గొంటున్న పార్టీల మధ్య ఏ అభిప్రాయ భేదాలు వచ్చినా పరిష్కరించడానికి సమన్వయ సంఘం వున్నది. ఈ ఏర్పాటు విజయవంతంగా కొనసాగడంవల్ల కేరళ మిశ్రమ మంత్రివర్గం ఇటీవలనే అయిదేళ్ళ కాల పరిమితిని పూర్తి చేసింది.

మొన్న కాశ్మీర్‌లో కూడా ఇటువంటి ఏర్పాటే జరిగింది. కాంగ్రెసుదే మెజారిటీ అయినా, మంత్రివర్గం కాంగ్రెసుకు చెందని షేక్ అబ్దుల్లా నాయకత్వాన వున్నది. దానిలో జాతీయ మహాసభ సభ్యులు కూడా వున్నారు. ఎప్పటికైనా రెండు పార్టీల వారి మధ్య అభిప్రాయభేదాలు పొడచూపే అవకాశం వున్నది. వాటిని వెనువెంటనే పరిష్కరించకపోతే కీలకమైన కాశ్మీర్ రాష్ట్రంలో రాజకీయ అస్థిరత్వం తప్పదు.

కనుకనే, కేరళలోవలె కాశ్మీర్‌లో కూడా ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పరచడం జరిగింది. దానిలో ఇద్దరు కాంగ్రెసు సభ్యులు, ఇద్దరు జాతీయ మహాసభ సభ్యులు వుంటారు. వారు పరిష్కరించలేని అభిప్రాయభేదాలను షేక్ అబ్దుల్లాకు, ఆయనకు కూడా సాధ్యం కాని వాటిని ప్రధాని తిర్పుకు విడిచిపెడతారు.

ఈ ఏర్పాటుతో కాశ్మీర్‌కు సంబంధించినంతవరకు మరొక తలనొప్పి తొలగిపోయినట్టే. ఇది విజయవంతంగా కొనసాగగలదనే ఆశించాలి.

శ్రీ రాయ్ చౌధురి

సుప్రసిద్ధ శిల్పి, చిత్రకారుడు శ్రీ దేవీ ప్రసాద్ రాయ్ చౌధురి మృతి తమిళనాడులోను, ఆంధ్రప్రదేశ్‌లోను ఆయనకు గల పలువురు అభిమానులకు విచారకర వార్త.

సృజనాత్మక కళాకారుడుగా శ్రీ రాయ్ చౌధురి జీవితంలో ప్రధాన భాగం మద్రాసులోనే గడిచింది. మద్రాసులోని స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌కు ఆయన సుమారు ముప్పై ఏళ్ళపాటు ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఆయన వద్ద శిక్షణ పొందిన వారిలో ఎందరో ఉద్దండులైన చిత్రకారులు, శిల్పులు వున్నారు. వారిలో పలువురు తెలుగువారు కూడా వున్నారు.

శ్రీ రాయ్ చౌధురి వెనుకటి తరం బెంగాలీ కళాకారుల కోవకు చెందినవాడు. కాని, ఆయన కళలో పాశ్చాత్య రంగు "పవర్" —ఓజో గుణం—హెచ్చుగా కనబడేది. చిత్రకళ కంటె శిల్పకళే ఆయన కళా హృదయానికి ప్రధానమైన ఆలంబనమైంది. దేశంలో పలు తావులలో ఆయన శిల్పాలు కనిపిస్తాయి. మెరీనా బీచ్‌లోని "ట్రయంఫ్ ఆఫ్ లేబరి" (శ్రమ విజయం), గాంధీజీ శిల్పాలు మద్రాసు నగరానికే శోభకలిగించే కళాఖండాలు. ఆయన స్మృతికి ఇవి చెక్కుచెదరని చిహ్నాలు.

దేశవ్యాప్తంగా దసరా వేడుకలు

న్యూఢిల్లీ, అక్టోబరు 15— చెడుపై పోరాటంలో మంచి సాధించే విజయానికి సంకేతమైన దసరా ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరిగాయి.

ఢిల్లీలోని రామలీలా మైదానంలో రావణ్ణాకుంభకర్ణ, మేఘనాథ బొమ్మలను దహనం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమద్, ఉపరాష్ట్రపతి శ్రీ జట్టి, పలువురు కేంద్ర మంత్రులు, లక్షలాది ప్రజలు హాజరైనారు.

భారతదేశంలో పర్యటిస్తున్న యుగోస్లావ్ ప్రధాని డ్రగుల్ బిజెడిక్ సతీసమేతంగా ఈ వేడుకలు తిలకించారు.

శ్రీరాముడు, సీత, లక్ష్మణులు అయోధ్యకు వెళ్ళడానికి తొలిసారిగా ఈసీరు టెలివిజన్‌ను అనుసరించారు.

దేశంలోని వివిధ కేంద్రాలలో కూడా ఈ వేడుకలు జరిగాయి.

మైసూర్‌లో ఊరేగింపు

మైసూరు : సవరాత్రి ఉత్సవాల సమాప్తి సందర్భంగా విన్న ఇక్కడ అత్యంత వైభవంగా జరిగిన ఊరేగింపులో నాలుగు లక్షలమంది ప్రజలు తిలకించారు.

నాలుగు కిలోమీటర్లు సాగిన ఊరేగింపును తిలకించడానికై లక్షలాది ప్రజలు బాటల కిరువైపులా నిలబడారు.

రెండు వర్ణాంగుల పొడవైన ఊరేగింపులో అందరి వేషాలు అలంకరించిన గజరాజు ప్రత్యేకాకర్షణ.

భారతమాత చిత్రాన్ని జీపులో వుంచి తీసుకువచ్చారు.

సంప్రదాయానుసారం పెక్కు ఏనుగులు జానపద నృత్య బృందాలే కాక, ఆధునిక కాలానుగుణ్యంగా 40 మంది మోటారు సైకిళ్ళతో పాల్గొన్నారు.

కేరళలోని బెంగాలీల దసరా సందర్భంగా ఒక నౌకాదళ నౌకపై దుర్గ, లక్ష్మి, గణపతి విగ్రహాలను వుంచి ఊరేగించారు. సముద్రతీరాన జరిగిన వేడుకలలో సాయుధ దళాలకు చెందిన పలువురు నృత్యగానాలలో పాల్గొన్నారు.

"అరాజకం ప్రమాదం తొలగినప్పుడే ఆత్యయిక పరిస్థితి రద్దు"

—ప్రధాని ఇందిర స్పష్టీకరణ

శ్రీనగర్, అక్టోబరు 15—ఆత్యయిక పరిస్థితి ప్రకటనకు దారితీసిన పరిస్థితులు తొలగిపోయినప్పుడే ఆత్యయిక పరిస్థితి తొలగిపోగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి స్పష్టం చేశారు.

కాశ్మీర్‌లో ఐదు రోజుల పర్యటన అనంతరం పిన్న ఇక్కడి నుంచి ఢిల్లీకి తిరిగి వెళ్ళేముందు విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఆత్యయిక పరిస్థితి ఎంత త్వరగా తొలగిపోగలదనే విషయం చెప్పజాలనని ఆమె అన్నారు.

ఒకటిరెండు నెలలలో ఆత్యయిక పరిస్థితిని రద్దుచేస్తారన్న అభిప్రాయం వున్నదని ఒక విలేకరి పెర్కొనగా, శ్రీమతి గాంధి ఇలా అన్నారు:—ఆత్యయికపరిస్థితి క్రీడకాదు. దానికి దారితీసిన కారణాలు సమసిపోయినప్పుడు ఆత్యయిక పరిస్థితి రద్దుకాగలదు.

దానికి ఎంతకాలం పడుతుందని ప్రశ్నించగా, 'నేనేలా చెప్పగలను? అది పరిస్థితులపై ఆధారపడివున్నది. కొందరు కొన్ని పనులు చేయాలనుకొన్నారు. వారిలో ఎంతవరకు మార్చువచ్చిందో నాకు తెలియదు.

జనరల్ ఎన్నికలు జరగబోతున్నాయా? అని ప్రశ్నించగా, "ఎన్నికలు జరిగేప్పుడు ఆ విషయం మీకు తెలుస్తుందని" అని ఆమె అన్నారు.

మన దేశంలో కొద్దిమంది వ్యక్తుల గ్రూపు భిన్నాభిప్రాయాలు గైకొంటున్నారని కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను ఉదహరించగా ఆమె ఇలా అన్నారు: "దేశాన్ని మంత్రివర్గం, పార్లమెంటు పరిపాలిస్తున్నది. దేశ జనాభాతో పోల్చితే వారి సంఖ్య స్వల్పమే."

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, విదేశ గూఢచారుల కార్యకలాపాలను గురించి విదేశీపత్రికలలో వెలువడుతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి అని ఆమె అన్నారు.

పత్రికలపై సెన్సార్‌షిప్ కొంతవరకు సడలించడం జరిగిందని, తదుపరిచర్యలు పత్రికల వైఖరిపై ఆధారపడి ఉంటాయని ఆమె అన్నారు.

ఇండియా సోవియెట్ అనుకూల దేశమనే ఆరోపణ ఖండన

న్యూఢిల్లీ, అక్టోబరు 15—భారతదేశం "సోవియెట్ అనుకూల దేశమనే" ప్రచారాన్ని ఖండిస్తూ, "వారి వ్యవస్థలతో ప్రమేయం లేకుండా, ఒకవిధంగా మూసే మనం అన్ని దేశాలకు, అనుకూలమే. ప్రధానంగా మనం భారతదేశానికి అనుకూలత" అని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడిక్కడ అన్నారు.

మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పై విధంగా అన్నారు. ఈ ఇంటర్వ్యూ ఢిల్లీ టెలివిజన్‌లో నిన్న రాత్రి ప్రసారమైనది.

స్వాతంత్ర్య పోరాట కాలంనుంచి కూడా సోవియెట్ యూనియన్ ఎల్లప్పుడు భారతదేశానికి మద్దతు ఇస్తూ వచ్చిందని ఆమె అన్నారు.

మనం సోవియెట్ యూనియన్‌కు మద్దతు ఇవ్వడం కన్నా అదేరీతి మనకు మద్దతు ఇస్తూ వచ్చింది. మన దేశంలో ప్రజాస్వామ్య రంగం నెలకొల్పడానికి తొలిదశలో రష్యా సహాయం చేసింది. అమెరికా సహాయాన్ని కూడా కోరాము. కాని వారు నిరాకరించారు అని ప్రధాని అన్నారు.

ఆమె యింకా యిలా అన్నారు:—అన్ని దేశాలతో స్నేహ సంబంధాలను ఏర్పరచుకోవడంలోనే మనం దృఢంగా విశ్వసిస్తున్నాము. మన విదేశాంగ విధానం అలీన విధానం.

బొంబాయిలో పుష్పవృష్టి

బొంబాయి, అక్టోబరు 15—దసరా పండుగ సందర్భంగా మహారాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ విన్న ఇక్కడ శివాజీ పార్కులో వేడుకలను ఏర్పాటుచేసిన సందర్భంలో హెలికాప్టర్ అక్కడి చేరిన 45 వేలమంది జనాలపై పుష్పవృష్టి కురిపించింది.

మహారాష్ట్ర సంప్రదాయం ప్రకారం శమీవృక్షపు ఆకులను, మిఠాయిలనుమరికొన్నవాడలకు చెందిన ఆ జనాలకు రాష్ట్రగవర్నర్, ముఖ్యమంత్రి స్వయంగా పంచిపెట్టారు.

మిఠాయి అనే బదులు బంగారం" అని ప్రజలు చెప్పుకొనే ఆ పత్రిని రాష్ట్రగవర్నర్‌కు అందజేసే అపూర్వ అవకాశాన్ని పొందినది.

ఇరువురు కుట్రదారులకు మరణశిక్షలు

సాదత్ ధ్రువీకరణ

కయిరో, అక్టోబరు 15—తన ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రపన్నారన్న నేరారోపణపై మరణశిక్ష విధించిన ఇద్దరి శిక్షను ఈజిప్టు ప్రెసిడెంట్ శ్రీ అన్వర్‌సాదత్ మొన్న భాయపరిచారు.

డి ఎం.కె. అధ్యర్థాన రాష్ట్ర సాయి మహిళా మహాసభ సమావేశం 15, 16 తేదీలలో మదురైలో జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ప్రకటించారు.

అంతర్జాతీయ పరిస్థితిపై చవాన్, బిజెడిక్‌ల చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 15— అంతర్జాతీయ పరిస్థితి, ప్రధానంగా ఆసియాలో పరిస్థితి గురించి ఇండియా, యుగోస్లావియాల మధ్య నిన్న ఇక్కడ ప్రాథమిక చర్చలు జరిగాయి.

ఉత్తర వియత్నాం, శ్రీలంక, చైనాలు సందర్భించి నిన్న ఇక్కడకు వచ్చిన యుగోస్లావియా ప్రధాని బిజెడిక్ ఈప్రాంతంలో రాజకీయ, లర్థిక సమస్యలపై ఆ దేశాల నాయకుల అభిప్రాయాలను భారత విదేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు వివరించారు.

బిజెడిక్‌తో గంటసేపు చర్చలు జరిపిన అనంతరం శ్రీ చవాన్ పత్రికలవారితో మాట్లాడుతూ ఇంకా ఇలా అన్నారు:

"అంతర్జాతీయ పరిస్థితి గురించి మేము చర్చించాము "శ్రీలంక, వియత్నాం, చైనా, సింగపూర్ నాయకులతో తాను జరిపిన చర్చల గురించి బిజెడిక్ వివరించాడు.

ఇండియాతో యుగోస్లావియా స్నేహ సంబంధాలకు బిజెడిక్ అత్యంత ప్రాధాన్య మిచ్చినట్టు అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

శ్రీ చవాన్, శ్రీ బిజెడిక్ చర్చలలో భారత దేశం తరపున విదేశాంగ శాఖలో కార్యదర్శి శ్రీ వి. పి. త్రివేది ప్రభృతులు, యుగోస్లావియా తరపున విదేశాంగ శాఖ ఉపకార్యదర్శి లాజర్ మోజనోవ్ ప్రభృతులు పాల్గొన్నారు.

యుగోస్లావియా ప్రధాని బిజెడిక్ సింగపూర్‌నుంచి ఇక్కడకు వచ్చినప్పుడు విమానాశ్రయంలో మాట్లాడుతూ, రెండు దేశాల మధ్య మైత్రి సంప్రతింపులు, చర్చలద్వారా బలిష్ఠంగా వున్నదని, ఈ సంబంధాలు ఇలాగే కొనసాగగలవని అన్నాడు.

చైనా నాయకులతో జరిపిన చర్చలలో ఇండియాపట్లవారివైఖరి ఏ విధంగా వున్నదని మీడియా అడిగారు? అని ఒక విలేకరి ప్రశ్నించగా "మేము చైనా, యుగోస్లావియా సంబంధాల గురించి మాత్రమే చర్చించాము. ఒక దేశంపట్ల మరొక దేశం వైఖరిగురించి చర్చించలేదు" అని ఆయన బదులు చెప్పాడు.

రాష్ట్రపతితో భేటీ

యుగోస్లావియా ప్రధాని బిజెడిక్ ఇక్కడకు వచ్చిన వెంటనే భారత రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్‌ను కలుసుకొని చర్చించాడు.

యుగోస్లావియా ప్రధాని బిజెడిక్, ఆయన సతీమణి విన్న రామలీలా మైదానంలో రామలీలా ఉత్సవాలు సందర్శించారు.

సంక్షుప్త వార్తలు

శ్రీలంకలో తేయాకు, రబ్బర్, కొబ్బరి తోటలు జాతీయం

కొలంబో, అక్టోబరు 15—తేయాకు, రబ్బర్, కొబ్బరి తోటలన్నిటిని జాతీయం చేసే బిల్లును శ్రీలంక జాతీయ అసెంబ్లీ నిన్న ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ చట్టం పరిలంగా స్వదేశీ విదేశ సంస్థల ఆధీనంలో ఉన్న 41 లక్షల 51 వేల ఎకరాల విస్తీర్ణంకల తోటలు జాతి పరమౌతాయి.

రొడీషియాలో సాయుధ పోరాటానికి పిలుపు

లుసాకా, అక్టోబరు 15— తీవ్రమైన సాయుధ విప్లవం ద్వారా సామ్రాజ్యవాదాన్ని, పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మూలించడానికై అయిదాలు చేయాలిపోరాటం సాగించవలసిందిగా రొడీషియాలోని ఆఫ్రికన్లకు ఆఫ్రికన్ నేషనల్ కౌన్సిల్‌కు చెందిన ముఖ్యోపదేశవర్గం పిలుపునిచ్చింది.

అంగోలా ప్రత్యర్థివర్గాల నాయకుల సమావేశం

బ్రెజిలియా, అక్టోబరు 15 — శాంతి చర్చలు జరపడానికై అంగోలాలోని మూడు ప్రధాన రాజకీయపక్షాల నాయకులు బ్రెజిల్‌కు రావాలని గబన్ అధ్యక్షుడు ఆల్బర్ట్‌బెర్నార్డ్‌బోంగో ప్రతిపాదించాడు. ఆగ్రరాజ్యాలు జోక్యంచేసుకొని వారి మధ్య సంఘర్షణలను రెచ్చగొడుతున్నట్టు ఆయన ఆరోపించాడు.

భారత, సోవియెట్ కమ్యూనిస్టు పార్టీల మధ్య సన్నిహిత సంబంధాలు

మాస్కో, అక్టోబర్ 15—సాధ్యత్వ సంబంధాలను మరింతగా పెంపొందించుకోవాలని భారత, సోవియెట్ కమ్యూనిస్టు పార్టీలు నిర్ణయం గైకొన్నాయి. క్రెమ్లిన్‌లో నిన్న సమావేశమైన సందర్భంగా భారత కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ శ్రీ డాంగే, సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి బోరిస్ పోనొమర్యాన్ ఈ విషయం ప్రకటించారు.

అల్జీరియా, మొరాకో మధ్య ఉద్రిక్తత

రబాత్, అక్టోబరు 15— స్పానిష్ సహారా గురించి తలెత్తిన జాతీయ న్యాయస్థానం లేవు తీర్పు చెప్పుకున్న తరుణంలో అల్జీరియా, మొరాకో మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఇరువు దేశాలు సరిహద్దులో సైన్యాలను కేంద్రీకరించాయి.

చిలీలో దారుణమైన దమన కాండ

న్యూయార్క్, అక్టోబరు 15—చిలీలో రాజకీయవాదులపై విస్తృత సైనికంప్రకారం దారుణమైన నిర్బంధకాండ కొనసాగుతున్నదని ఐక్యరాజ్యసమితికి చెందిన బృందం సంవత్సరంపాటు దర్యాప్తు అనంతరం నివేదికలో పేర్కొన్నది.

ఫిలిం కార్పొరేషన్

(1 వ పేజీ తరువాయి)

సాధించవలసి వున్నదని శ్రీ రంగారెడ్డి పేర్కొన్నారు.

సినిమా నిర్మాణం ప్రారంభంతోనే సబ్సిడీ మంజూరు చేయాలన్న విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించగలనని, స్టుడియోలకు అవసరమైన యంత్రపరికరాల దిగుమతికి తగు విదేశమారక ద్రవ్యం మంజూరు చేయవలసిందిగా కేంద్రాన్ని ఒప్పించడానికి ప్రయత్నించగలనని కూడా ఆయన చెప్పారు.

రేడియో కేంద్రాల అభివృద్ధి

రాష్ట్రంలో రేడియో ప్రసార సౌకర్యాలు లగినంతగా లేనని చెబుతూ కనీసం రెండు రేడియో కేంద్రాల హైదరాబాద్, విజయవాడ—కి తిని నూరు కిలోవాట్లకు పెంచాలని కేంద్ర మంత్రికి శ్రీ రంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.

కడప, విశాఖపట్నం రేడియో కేంద్రాల స్థాయిని కూడా పెంచాలని ఆయనకోరారు.

హైదరాబాద్‌లో టెలివిజన్ కేంద్రం

హైదరాబాద్‌లో రెగ్యులర్ టెలివిజన్ కేంద్రాన్ని నెలకొల్పాలని కూడా శ్రీరంగారెడ్డి అభ్యర్థించారు.

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత శ్రీ బి. ఎన్. రెడ్డి ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, రాష్ట్రంలో కళల అభివృద్ధికి ఒక సంస్థను నెలకొల్పవలసిందిగా 11 సంవత్సరాలుగా తాను కోరుతున్నానని, ఆ కోర్కె ఇప్పటికీ నెరవేరడం చాలా సంతోషకరమని అన్నారు.

ఈనాడు వస్తున్న తెలుగు సినిమాల పట్ల ఆయన ఆందోళన వెలిబుచ్చుతూ, తెలుగు సినిమాల ప్రమాణాలు పెరగగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

రాష్ట్ర సాహిత్య అకాడెమీ అధ్యక్షుడు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ, మారుతున్న సమాజాన్ని తలన చిత్రాలు ప్రతిబింబించగలవన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

ఉదాత్తచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ చిన్న చిన్న పట్టణాలలో థియేటర్ల నిర్మాణానికి తోడ్పడడంతోపాటు ఎయిర్ కండిషన్డ్ థియేటర్ల నిర్మాణానికి కూడా తోడ్పడాలని ఆయన కోరారు. అయితే, ఈ అభ్యర్థనను ఆ తర్వాత ప్రసంగించిన ముఖ్యమంత్రి తోసిపుచ్చారు.

తలన చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ ఎం ఆర్. కృష్ణస్వామి రావు సాహెబ్ స్వాగతం చెబుతూ కోటి రూపాయల వాటా పెట్టుబడితో నెలకొల్పుతున్న ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ తలన చిత్ర పరిశ్రమాభివృద్ధిలో ఒక మైలురాయి అని అన్నారు.

సమాచార శాఖ డైరెక్టరు, ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి రాజ్యం నిన్న వందన సమర్పణ చేశారు.

ఈ ఉత్సవం జరిగిన రవీంద్రభారతిని సమాచార శాఖ వారు కనులపండువుగా అలంకరించారు.

ఒంగోలు లేఖ

యర్రగొండపాలెం సమితి అభివృద్ధి కృషి

ప్రకాశం జిల్లాలోని 17 పంచాయతి సమితులలో యర్రగొండపాలెం సమితి పెక్కు విధాల వెనుకబడివుంది. 47 గ్రామాలు, 90 వేల జనాభావున్న ఈ సమితి ఎక్కువ భాగం రాతి నేల కావడం వల్ల, వర్షపాతం తగినంతగా లేనందువల్ల పంట దిగుబడి చాలా తక్కువ. దాని కారణంగా దాదాపు 20 వేల మంది కూలి కోసం కోస్తా జిల్లాలకు వెళ్ళకతప్పదు.

ఈ సమితిలో ఎక్కువ భాగం బావులకింద సేద్యం జరుగుతుంది. ప్రతి గ్రామానికి చెరువు వుందికాని వర్షపాతం తక్కువై నందువల్ల చెరువుల కింద సాగు సాధ్యపడదు. ఈ సమితిలో మొత్తం 2,200 సేద్యపు బావులు వున్నప్పటికీ 400 బావులకు మాత్రమే మోటార్లు వినియోగిస్తున్నారు.

ఈ ప్రాంతానికి త్వరలో నాగార్జున నీరు సరఫరా జరగగలదని, దీనివల్ల తమ స్థితిగతులు మెరుగుపడగలవని ఆ ప్రాంతం ప్రజలు ఆశిస్తున్నారు.

ఈ ప్రాంతం విద్యారంగంలో కూడా పూర్తిగా వెనుకబడి వుంది. సమితిలో నూరు ప్రాథమిక పాఠశాలలు, అయిదు అప్పర్ ప్రైమరీ పాఠశాలలు, అయిదు హైస్కూల్స్ వున్నాయి. ఈ సమితిలో ఒక కళాశాల ఏర్పాటవలసిన అవసరత కలదని ఇటీవల ఇక్కడికి వచ్చిన విద్యామంత్రికి సమితి అధ్యక్షుడు శ్రీ వేగినాటి కోటయ్య ఒక మెమొరాండం సమర్పించాడు.

యర్రగొండపాలెం సమితిలో వైద్య సౌకర్యాలు కూడా తగినంతగా లేవు. యర్రగొండపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వుంది. దీన్ని 30 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేశారు.

ఈ ప్రాంతం పర్యావరణం అయ్యే సూచనలు కనబడుతున్నాయి. పచ్చదనం లేనందున పూర్తిగా వ్యవసాయంగింలో వెనుకబడి వున్నది. ఈ ప్రాంతంలో గిల గింగిపాలెం చెరువు నుంచి నీటి కాలువ నిర్మాణం, గంగిచెరువు, నరజాముల వద్ద చిన్న చెరువుల పెన చెరువు, తీగలేరుపై ఆనకట్ట నిర్మాణం, యర్రగొండపాలెం చెరువు మరమత్తు కార్యక్రమాలు బోయలపల్లి, గుడిపాడు చెరువులకు నల్లమాడ చానల్ పూర్తిచేసి దీనిని పారిస్తే ఈ ప్రాంతం నిజంగా సస్యశ్యామలం అవుతుంది.

ఈ ప్రాంతంలో సుమారు 15 వేలమంది గిరిజనులు నివసిస్తున్నారు. వీరి వ్యవసాయం అభివృద్ధికి సమితి అధ్యర్థాన దుక్కిటెద్దులను సరఫరా చేశారు. అటవీ పెంపుడు బావులను ప్రభుత్వంవారు త్రవ్వించారు. విద్యాభివృద్ధికి 25 వేల రూపాయలఖర్చుతో 33 స్కాలర్‌షిప్ పథకం, గారపెంట, అల్లీపాలెం పంటలలో ఆశ్రమ పాఠశాలలు, పుల్లల చెరువు, నరజాముల తండాలో ప్రభుత్వ హాస్టళ్లను నిర్మించారు.

హరిజనులకు వ్యవసాయానికి అయిదు పెంటబావుల నిర్మాణం జరిగినది. ఇవికాక డి. పి. ఎ. పి. కింద మరో ఆరు బావులు మంజూరయాయి. ఆరు అంతకంటె కింద మరి అయిదు బావులు ఏర్పడతాయి. యర్రగొండపాలెంలో 50 వేల రూపాయల ఖర్చుతో హరిజన హాస్టలు నిర్మించారు. వీరి అభివృద్ధికి షెడ్యూల్డు కులాల కార్పొరేషన్ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడానికి [illegible] తున్నది.

ఈ ప్రాంతం వెనుకబడినదైనా, ఇక్కడి పరిశ్రమాభివృద్ధికి పూర్తి అవకాశాలు వున్నాయి. ఇక్కడికి 12 మైళ్ళ దూరాన విద్యుత్ హైటెన్షన్ "మగ్గురాయి" కావలసినంత లభ్యమవుతుంది. ఈ మగ్గురాయి పెయింట్లు, ఆయిల్, డ్రిల్లింగ్, బ్యారన్ గొట్టాలు మొదలగు వాటికి పనికివస్తుంది. సమితి కేంద్రమయిన యర్రగొండపాలెంలో ఈపరిశ్రమ కేంద్రాన్ని నెలకొల్పితే పూర్తిగా అభివృద్ధి కావడానికి వీలవుతుంది. ఈ పరిశ్రమను ప్రభుత్వం త్వరగా చేపట్టవలెనని ఈ ప్రాంతం ప్రజలు కోరుతున్నారు.

—"ఆంధ్రజ్యోతి" విలేకరి

అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షుల మధ్య తీవ్ర విభేదాలు

న్యూయార్క్, అక్టోబరు 15—అధికంగా తీవ్రమైన చిక్కులలో వున్న న్యూయార్క్ నగర పాలక సంస్థకు ఫెడరల్ ప్రభుత్వ సహాయం సమస్యపై అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్, ఉపాధ్యక్షుడు రాక్ ఫెల్లర్‌కు మధ్య తీవ్రమైన అభిప్రాయ భేదాలు రచ్చకెక్కినవి.

న్యూయార్క్ నగర పాలక వ్యవస్థ ప్రత్యర్థి రాజకీయ పక్షమైన డెమొక్రాట్ల చేతుల్లో వున్నది. ప్రస్తుత సంక్షోభానికి డెమొక్రాట్లే కారణమని, అందుచేత ఫెడరల్ సహాయం ప్రసక్తి లేదని ఫోర్డ్ విమర్శకులై గట్టిగా ప్రకటించడం తీవ్ర విమర్శలకు గురిఅయినది. పెద్ద ఎత్తున సిబ్బందిని తొలగించడంవల్ల లక్షలాది ప్రజలకు పౌర సౌకర్యాలు వ్యగ్రమైపోయాయి.

ఫోర్డ్ పై అరికి విన్నంగా, అమెరికా పార్లమెంటు తక్షణమే జోక్యం చేసుకొని సహాయం చేయాలని రాక్ ఫెల్లర్ ప్రకటన చేయడంతో విభేదాలు రచ్చకెక్కాయి.

అంతమాత్రాన వారిపుడు విడిపోవడంకాని, రాక్ ఫెల్లర్ రాజీనామా చేయడంకాని జరగకపోవచ్చునని ఇక్కడి వర్గాలవారు పేర్కొంటున్నారు.

రాక్ ఫెల్లర్ తనను సంప్రతించకుండా ఆ ప్రకటన చేయడంపట్ల ఫోర్డ్ తన విస్మయాన్ని, వ్యథను వ్యక్తం చేశారని ఆయనకు సన్నిహితులైనవారు తెలిపారు.

ప్రెసిడెంట్ ఫోర్డ్ కారుకు స్వల్ప ప్రమాదం

హార్ట్‌ఫర్డ్, అక్టోబరు 15— అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ ఏయిరిస్తున్న కారు పార్శ్వానికి విన్న రాత్రి ఇక్కడ మరొక కారు ఢీకొన్నది.

ప్రెసిడెంట్ ఫోర్డ్ 'బుల్‌ట్రూప్' కారుకు స్వల్పంగా నష్టం కలిగినది. ఆ కారు ఆగకుండానే ముందుకు సాగిపోయినది.

ఢీకొన్న కారు డ్రైవరును నిర్బంధంలో ఉంచారు. అతను ఎవరైనదీ ఇంకా తెలియలేదు.

జనవాక్యం

ఖమ్మంలో ప్రభుత్వం హాస్టళ్ళ నిర్వహణ తీరు

ఖమ్మంలో ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖవారి ఆధ్వర్యాన హరిజన, గిరిజన బలహీన వర్గాల విద్యార్థులకోసం ఒకే ఆవరణంలోని ప్రభుత్వ భవనాలలో నాలుగు హాస్టళ్ళను నిర్వహిస్తున్నారు. మొత్తంమూడువందలమందికి పైగా విద్యార్థులు వాటిలో వుంటున్నారు. అయితే, వారికి ఇక్కడ కనీస ప్రాథమిక వసతులు కూడా లేని కారణంగా వారు తమ విద్యను కొనసాగించుకోలేకపోతున్న

సరిహద్దులకు ప్రమాదం ఏర్పడితే తీవ్ర ప్రతిఘటన

సైనికులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని ఉద్ఘాటన

శ్రీనగర్, అక్టోబరు 13— ఎప్పుడైనా, ఎటునుంచి అయినాసరే మన సరిహద్దులకు ప్రమాదం వాటిల్లితే సాహసికులైన మన సైనికులు గట్టి జవాబు ఇవ్వగలరని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు ప్రకటించారు.

అగ్రగామి ప్రాంతాలలో సరిహద్దులను సంరక్షిస్తున్న సైనికుల సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి ఇలా అన్నారు.

అగ్రగామి ప్రాంతాలలో ప్రధాని నేటి మధ్యాహ్నం అంతా గడిపారు. మూడు పోస్టు సైనికులు, సరిహద్దు భద్రతా సిబ్బందితో ప్రసంగించారు.

వాతావరణం బాగా వున్నప్పుడేకాక, క్లిష్టంగా వున్నప్పుడుకూడా తాను లోగడ సరిహద్దులలో వున్న సైనికులను సందర్శించడం జరిగింది. ఇలా చేయడం వల్ల సరిహద్దు ప్రాంతాలలో ఎటువంటి క్లిష్టపరిస్థితులలో మన సైనికులు వుంటూ, కర్తవ్యాన్ని నిర్వహిస్తున్నదీ తెలుసుకొనడానికి తనకు అవకాశం కలుగుతుందని ఆమె అన్నారు.

దేశం ఎదుర్కొన్న కష్ట పరిస్థితులను వివరిస్తూ, అన్నింటిని ఎదుర్కొని దేశం ద్రవ్యోల్బణాన్ని లొంగదీసిన దేశాలలో మొదటిది ఎలా కాగలిగింది అని ఆమె చెప్పారు.

జాతి సమగ్రతను ఎలాగైనా పరిరక్షించవలసివుంది. ఎంతో కష్టపడి సాధించుకున్న స్వాతంత్ర్యం లేశమాత్రం దెబ్బతిందే నష్టపోగలమని ప్రధాని అన్నారు.



విజయవాడ వద్ద వరదపట్టు క్రొత్తగా ప్రవహిస్తున్న కృష్ణానది దృశ్యం (ఎడమవైపు): ప్రమాద స్థాయినిమించి పచ్చిన కృష్ణానది వరదలలో మునిగిపోయిన కృష్ణలంక ప్రాంతం ఇళ్లు (కుడివైపు)

కాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెసు పార్టీల మధ్య సయోధ్య

నల్గురు సభ్యులతో సమన్వయసంఘం ఏర్పాటు

శ్రీనగర్, అక్టోబర్ 13— కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెసు, నేషనల్ కాన్ఫరెన్సుల నడుమ సరళ సంబంధాలు నెలకొల్పడానికి, జమ్మూ-కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య, సెక్యులర్ శక్తులను పటిష్టం చేయడానికి నల్గురు సభ్యులతో ఒకసమన్వయ సంఘం ఏర్పాటు అయింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాలమధ్య నేటి మధ్యాహ్నం జరిగిన సమావేశం అనంతరం ఈ సంఘం ఏర్పాటునుగురించిన నిర్ణయం తీసుకొనడం జరిగింది.

ప్రభుత్వ నిర్వహణలో ఓ ప్రక్క భాగస్వాములుగా వుంటూ, వేరొకప్రక్క ఈ రెండు పార్టీలు స్వతంత్రంగావ్యవహరించడంవల్ల కలిగే చిక్కులను అధిగమించడానికి ఇటువంటి ఏర్పాటు ఒకటి అవసరమని ఆ పార్టీలు కోరుతున్నాయి.

వజ్యుద్దీన్ షేర్‌ఖాన్, మీర్జా అఫ్జల్ బేగ్, ఓం మెహతా, వి. డి. కాకూర్‌లు ఈ సంఘంలో సభ్యులుగా వుంటారు.

ఈ కమిటీ సభ్యులలో ఏదైన విషయంలో అభిప్రాయభేదాలు కలిగితే దానిని నిర్ణయం నిమిత్తం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీకి, ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లాకు నివేదిస్తారు.

రాజమండ్రిలో మేడూరి కామర్సు కాలేజి ప్రారంభం

దేవాదాయ శాఖ మంత్రి శ్రీసాగిసూర్యనారాయణరాజుచే

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి: అక్టోబరు 15— దాన్శెట్టి దేవాదాయ, ధర్మాదాయ సంస్థల శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ఇటీవల ఇక్కడ వాణిజ్యమండలి భవనంలో మేడూరి రామయ్య కాలేజి (ఎం. కాం. కోర్సు)కు ప్రారంభోత్సవం చేస్తూ మన మాతృభాష తెలుగు(భాష)ను ప్రోత్సహించి దాని వ్యాప్తికై కృషి చేయడం అవసరం అని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవలసిందని, ఉద్యోగాలకోసం కాక ప్రభుత్వపరంగా స్వయం కృషిపై ఆధారపడడానికి ప్రయత్నించాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమానికి కాసనమండలి సభ్యుడు శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షత వహించారు.

రాజమండ్రి శ్రీ మేడూరి సత్యనారాయణ సభ్యులు స్వాగతం చెప్పారు.

సభలో సర్వశ్రీ శ్రీ దాసరాజుమహర్షి, ఎ. సి. సి. రెడ్డి, ఆర్. ఎస్. తలం, పి. వి. చలపతిరావు, ఆవంత పోతురాజు శర్మ, ఎస్. బసవరాజు, జి. సదాశివరావు, కె. గిరిధరరావు, ఎం. వెంకట్రావు మాట్లాడుతూ, శ్రీ మేడూరి సత్యనారాయణ ఈ కాలేజి స్థాపనకు చేసిన కృషిని వివరించి ఆయనను అభినందించారు. శ్రీ వి. వి. రాజు వందన సమర్పణ చేశారు.

సినాయ్‌లో అమెరికన్ పరిశీలకుల నియామకం

కాంగ్రెసు తీర్మానానికి ఫోర్డ్ ఆమోదం

వాషింగ్టన్, అక్టోబరు 13—సినాయ్‌లో హెచ్చరిక కేంద్రాలను నిర్వహించడానికి అమెరికన్ పౌరులను అధికారం కల్పిస్తూ కాంగ్రెసు చేసిన తీర్మానంపై ప్రెసిడెంట్ ఫోర్డ్ మొన్నటంతకం చేశాడు.

ఈ చట్టంపై సంతకం చేసిన అనంతరం ప్రెసిడెంట్ ఫోర్డ్ ఇలా ప్రకటించారు. "ఎల్బామనియాలో ప్రతిష్టంభనను మేము అంగీకరించబోమని నేను ధ్రువపడుతున్నాను."

పి. ఎల్. ఓ.. సిరియాలచే కయిరో సభ బహిష్కరణ

డమాస్కస్, అక్టోబరు 15— లెబనాన్‌లో రాజకీయ సంక్షోభాన్ని నివారించే నిమిత్తం కయిరోలో జరుగుతున్న అరబ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరుకాబోనని సిరియా ప్రకటించింది.

డమాస్కస్ రేడియో నిన్న ఒక ప్రకటనచేస్తూ లెబనాన్ సంక్షుభిత సంకటానికి సినాయ్ విషయంలో సెప్టెంబరు 1 వ తేదీన ఈజిప్టు, ఇజ్రాయెల్‌లమధ్య జరిగిన ఒప్పందం కారణమని ప్రకటించింది.

కయిరో సమావేశానికి తాము కూడా హాజరుకాబోమని పాలస్తీనా విమోచన సంస్థ రాజకీయ శాఖ అధిపతి శ్రీ ఫరూహ్ కద్దూమీ ప్రకటించినట్టుకూడా అరేడియో తెలియజేసింది.

కయిరో సమావేశానికి హాజరు కావడానికి 12 అరబ్ దేశాలు తమ సమ్మతి తెలియజేశాయి.

సిరియాపై ఇజ్రాయెల్ ప్రధాని రాబిన్ ఆరోపణ

టెల్‌అవీవ్, అక్టోబరు 15—సినాయి విషయంలో ఇజ్రాయెల్, ఈజిప్టుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని విచ్ఛిన్నం చేయాలన్న లక్ష్యంతో పశ్చిమాసియా యుద్ధాన్ని ప్రారంభించడానికి లెబనాన్ సంక్షోభాన్ని సిరియా వినియోగించుకొనవచ్చునని ఇజ్రాయెల్ ప్రధాని రాబిన్ ఆరోపించారు.

ఆయన నిన్న ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ, లెబనాన్‌ను ఆక్రమించడానికి సిరియా ఎట్టి ప్రయత్నం చేసినా, అది ఇజ్రాయెల్ చిత్రపటముప్పు కాగలదని ఆయన హెచ్చరించారు.

బీరూట్ శివార్లలో భీషణ సమరం

బీరూట్, అక్టోబర్ 15— లెబనాన్‌లో ప్రత్యర్థి వర్గాల మధ్య నిన్న బీరూట్ శివార్లలో రాకెట్లు, మోర్టార్లు, మరతుపాకులతో భీషణ సమరం జరిగింది.

కడచిన 48 గంటలలోను ఈ పోరాటంలో కనీసం 21 మంది మరణించి వుంటారని, దీనితో దాదాపు నెల రోజులుగా మితవాద క్రైస్తవులు, అతివాద ముస్లింల మధ్య జరుగుతున్న పోరాటంలో మృతుల సంఖ్య 530 కి పెరిగిందని, దాదాపు 1200 మంది గాయపడారని పోలీసువర్గాలవారు తెలియజేశారు.

కోనారావుపేట రోడ్డు ఆవశ్యకత

సిరిసిల్ల తాలూకాలో మంత్రి శ్రీ వెంకటరెడ్డికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, అక్టోబరు 15— కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకాలో అతి ముఖ్యమైన ప్రాజెక్టులలో ఒకటైన, ప్రస్తుతం నిర్మాణదశలోవున్న మూలవాగు ప్రాజెక్టుకు నిమ్మపెల్లినుంచి కోనారావుపేట రహదారిని నిర్మించవలెనని శాసన సభ్యుడు శ్రీ జె. నరసింగరావు, సిరిసిల్ల టౌను తనభవ్యాంకు అధ్యక్షులు శ్రీ జె. జగ్గారావు, డైరెక్టరు శ్రీ బి. భాస్కరరావు, రాష్ట్ర చిన్నసిటి పాడుదలశాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డికి ఇటీవల అయన సిరిసిల్ల తాలూకా పర్యటనలో వేములవాడకు వచ్చిన సందర్భంగా సంయుక్తంగా విజ్ఞప్తిచేశారు.

ఈ రోడ్డు లేనందున రవాణా సౌకర్యం లేక ప్రాజెక్టు నిర్మాణం కూడా అలస్యం అవుతున్నదని, తొలుత ఈ ప్రాజెక్టు అంచనాలో ఈ రోడ్డు నిర్మాణాన్ని చేర్చలేదని, మంత్రి వెంటనే దర్యగై కొనవలెనని వారు అభ్యర్థించారు.

మంత్రి అవసరమైన దర్యాప్తు జరపగలమని ప్రతినిధివర్గానికి హామీఇచ్చారు.

మంత్రికి శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం దర్శక కుల సంఘం అధ్యక్షులు శ్రీ సిహెచ్. వెంకటేశ్వరావు స్వాగతం పలికారు.

వేములవాడ సమితిలోని గంభీరావుపేట ప్రాజెక్టును విలాసాగర్‌వద్ద నిర్మించాలని రాష్ట్రరైతు సంఘం కార్యదర్శి శ్రీ సిహెచ్. భాజేశ్వరరావు మంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే సుమారు వేయి ఎకరాలకు నీటి సదుపాయం లభించి అధికోత్పత్తికి దోహదం చేయగలదని అయన మంత్రికి వివరించారు. మంత్రి పరిశీలించడానికి సమ్మతించారు.

పిడుగుపాటుకు శ్రీ మృతి

వేములవాడ, అక్టోబరు 15—రెండవ తేదీన కరీంనగర్ జిల్లా వేములవాడలో పిడుగుపడి 35 సంవత్సరాల హరిజన శ్రీ మృతిచెందినది.

వేములవాడ సమీపాన సాత్రాజుపల్లి శివార్లలో కూడా దూరంగా పడిన శిధానికి ఒక వ్యక్తికి స్పృహ తప్పినది.

కాకినాడ గాన సభ సంగీతోత్సవాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, అక్టోబరు 15— స్థానిక సరస్వతి గానసభ 72 వ వార్షిక దసరా సంగీత ఉత్సవాలను ఇటీవల సూర్యకళా మందిరంలో తూర్పుగోదావరి జిల్లాపరిషత్తు చెయిర్మన్ శ్రీ ఎస్. వి. పి. వి. కె. సత్యనారాయణ రావు ప్రారంభించారు.

సరస్వతి గానసభవంటి స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం ఇతోధికమైన సహాయం అందించవలెనని శ్రీ సత్యనారాయణరావు విజ్ఞప్తి చేశారు.

సరస్వతి గానసభ కార్యదర్శి శ్రీ సి. ఎస్. శ్రీనివాసరావు తొలుత స్వాగతం పలికారు.

సభకు సరస్వతి గానసభ అధ్యక్షులు, వ్యవస్థాపకులు కీ. శే. శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి నాయుడు మనుమడు శ్రీ కొమ్మిరెడ్డి సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

ఇక్కడ అంతర్జాతీయ సంగీత వార్షికోత్సవాన్నికూడ నిర్వహించారు.

శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు పాటకచ్చేరితో దసరా కార్యక్రమాలు ప్రారంభమయినాయి.

నేరేడుచర్లలో జూనియరు కాలేజి

వచ్చే విద్యా సంవత్సరంలో ప్రారంభోత్సవానికినన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, అక్టోబరు15—నల్లగొండ జిల్లా నేరేడుచర్లలో వచ్చే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ జూనియరు కాలేజిని ప్రారంభించడానికి గ్రామ పెద్దలు, జిల్లా విద్యాధికారి ప్రతినిధి అధ్యక్షతన మొన్న సమావేశమై ఈ కింది వారితో కమిటీని ఏర్పరచారు:

శ్రీ టి. కృష్ణారెడ్డి గౌరవ అధ్యక్షులు, శ్రీ పి. శ్రీ రామరెడ్డి అధ్యక్షులు, శ్రీ కె. ఢానకి రామరెడ్డి ఉపాధ్యక్షులు, శ్రీ పి. కోటేశ్వరరావు కార్యదర్శి, శ్రీ పి. వెంకటరామారావు సహాయ కార్యదర్శి, శ్రీ ఆర్. విశ్వనాథం కోశాధికారి, మరి 40 మంది సభ్యులు.

ప్రభుత్వం నిర్ణయించిన ప్రజావిరాళంగా చెల్లించవలసిన లక్ష రూపాయల విరాళాలు సమావేశంలోనే సర్వశ్రీ పి. కోటేశ్వరరావు ఇరవై అయిదు వేలు, పి. శ్రీరామరెడ్డి అయిదు వేలు, కె. ఢానకి రామరెడ్డి అయిదు వేలు, పి. వెంకటరామారావు అయిదు వేలు, పి. పుల్లయ్య పది వేలు, పి. బిక్షారెడ్డి అయిదు వేలు, ఆర్. రామనరసయ్య అయిదు వేలు, ఆర్. వెంకట అప్పారెడ్డి మూడు వేలు, కీ. రామరెడ్డి మూడు వేలు, స్వాగత టాక్సీ అయిదు వేలు, శ్రీనివాసాటాకీస్ అయిదు వేలు రూపాయలను తమ విరాళాలుగా ప్రకటించారు.

కనీసం మూడు లక్షల రూపాయలను వసూలు చేయవలెనని కమిటీవారు నిర్ణయించారు.

గ్రామానికి అనుకొనివున్న ప్రభుత్వం భూమి ఏడు ఎకరాలను కేటాయించవలెని జిల్లా కలెక్టరును కోరుతూ కూడా తీర్మానించారు.

నాగార్జునసాగరు ఆయకట్టు క్రిందకు వచ్చి త్వరితగతిన అభివృద్ధి చెందుతున్న హుజూరునగరు తాలూకాలో నేరేడుచర్ల గ్రామం అతిముఖ్యమైనది.

35 గ్రామాలకు కూడలిగా వున్న నేరేడుచర్లలో విద్యార్థుల సౌకర్యార్థం జూనియరు కాలేజి అవశ్యకత ఎంతేవున్నదని జిల్లాఅధికారులు భావిస్తున్నారు.

కృష్ణ వరదలలో 420 ఇళ్లు నేలమట్టం:

3000 ఎకరాలలో పంట ధ్వంసం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 15— కృష్ణానదికి మొన్న వచ్చిన వరదలలో అల్లకల్లంగా ఎంతనష్టం జరిగిందీ ఇంకా అంచనా వేయవలసి వున్నప్పటికీ, కృష్ణా జిల్లాలోని జగ్గయ్యపేట, నందిగామ, విజయవాడ తాలూకాలలోని 29 గ్రామాలకు నష్టం జరిగినట్టు నిన్నటికి అందిన వివరాలవల్ల తెలిసింది.

ఈ మూడు తాలూకాలలోను సుమారు మూడువేల ఎకరాలలో పంటలు వరదల వల్ల దెబ్బతిన్నాయి, మరి 800 ఎకరాలు నీట మునిగాయి.

ఈ మూడు తాలూకాలలోను సుమారు 890 ఇళ్ళు నీట మునిగినట్టు అంచనా. వీటిలో 420పూరిళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయని, మరి 328 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయని సబ్‌కలెక్టరు శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి చెప్పారు.

వరదలవల్ల నివాసం కోల్పోయిన వారికి, ఇతరత్రా నష్టపడినవారికి సహాయం అందజేసేందుకు వివరాలు రూపొందించడమైనదని కూడా ఆయన తెలియజేశారు.

మొన్న మధ్యాహ్నం ఇటీవల ఎన్నడూ లేనంతగా 17.4 అడుగుల మేరకు పెరిగిన కృష్ణానది వరద మట్టం నేటి ఉదయానికి ప్రకాశం బరాజ్‌వద్ద 11.9 అడుగులు వున్నది.

సీలింగు చట్టాల అమలుపై నివేదికలు

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 13— కమతాల పరిమితికి సంబంధించిన చట్టాల అమలు, మిగులు భూముల వంపిణీ, కొత్తగా భూములు పొందినవారికి అప్పగిస్తున్న సహాయం మొదలైనవాటికి సంబంధించి జిల్లాలవారీగా త్రైమాసిక నివేదికలను పంపవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను కోరింది.

భూములు కొత్తగా పొందినవారు వాటిని వినియోగంలోనికి తేవడంలో సాధించిన ప్రగతి, ఈ సందర్భంగా పూర్వం కేటాయించిన విధుల క్రమవినియోగం అన్ని అంశాలపై అధారపడి కొత్త సహాయాలను మంజూరు చేయడం జరుగుతుందని కేంద్రం స్పష్టం చేసింది.

కొత్తగా భూములు పొందినవారికి సహాయం నిమిత్తం కేటాయించిన సొమ్ము ఇతరత్రా మళ్ళింపు జరుగకుండా చూచే నిమిత్తమే ఈ చర్య గైకొన్నట్టు కేంద్రం వివరించింది.

వారపత్రికగా 'వెండితెర' ఆవిష్కరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబరు 15— చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం ఎంత చేసినా, ఇంకా చేయవలసింది ఎంతో వున్నదని ఆర్థిక, సమాచారశాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్న ఉదయం "వెండితెర" వారపత్రిక ఆవిష్కరణ సందర్భంగా అన్నారు.

చిక్కడపల్లిలోని 'వెండితెర' కార్యాలయంలో గత ఏడు సంవత్సరాలుగా ఎక్కి పత్రికగా ప్రచురితమౌతున్న 'వెండితెర'ను వారపత్రికగా శ్రీ బి. ఎస్. రెడ్డి ఆవిష్కరించారు.

మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ చిత్ర పరిశ్రమ సర్వతోముఖాభివృద్ధికి చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థను నెలకొల్పినట్టు తెలియజేశారు.

దేశంలో వస్తున్న చూడ్డులసుదృష్టిలో పెట్టుకొని, పత్రికలు విశ్వసించాలని శ్రీ రంగారెడ్డి సంపాదకులను సూచించారు.

పత్రికను ఆవిష్కరించిన పాల్కే అవార్డు గ్రహీత శ్రీ బి. ఎన్. రెడ్డి ప్రసంగిస్తూ ఈ పత్రిక, చలనచిత్ర పరిశ్రమను తీర్చుతాలని, తెలుగువారికి కీర్తి తేవాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పుంజరి వెంకటకృష్ణారావు, శ్రీ బి. ఎన్. రెడ్డిని పట్టువస్త్రాలతో సత్కరించారు. శ్రీ రెడ్డికి పాల్కే అవార్డు రావడం తెలుగు జాతికే గర్వకారణం అని ఆయన అన్నారు.

తొలుత 'వెండితెర' పత్రిక సంపాదకులు శ్రీ బి. ఏ. వి. పాండ్యా స్వాగతం చెప్పారు.

పత్రిక అభివృద్ధిని కోరుతూ జమున, విజయనిర్మల, కృష్ణ, జగ్గయ్య, సంగీత, డాక్టర్ సి నారాయణరెడ్డి, దాశరథి, విశ్వనాథ్ ప్రసంగించారు.

ఇతర దేశాల జోక్యం

(1 వ పేజీ తరువాయి)

అది అవశ్యంగా, పరోక్షంగా పని చేస్తూ ఉంటుంది"

'ఏ దేశంలోనైనా ప్రభుత్వపుగౌరవాన్ని కించపరచడానికి, దాని విధానాలను ప్రభావితం చేయడానికి అయా దేశాలలోని వర్గాలకు ధనసహాయం అందించడానికి బహిరంగ సహాయ సంస్థలను వినియోగించుకొనడం జరుగుతూ ఉంటుంది" అన్నారు.

వర్తమాన దేశాలలో ప్రభుత్వాలు, నాయకుల పరువు ప్రతిష్ఠలను పెంచడానికి, లేక ధ్వంసంచేయడానికి అంతర్జాతీయ ప్రచార యంత్రాంగాన్ని వినియోగించుకొనడం జరుగుతున్నదని, పత్రికలు, రేడియో, టెలివిజన్‌వంటి ప్రసార సాధనాలు రెడియో, టెలిబుక్ ఈ ప్రసారాంతలో భాగస్వామ్యం వహిస్తున్నాయని ప్రధాని అన్నారు.

ఇటువంటి చుతంత్రాలను అరికట్టు చేసుకొని, దమ్ము చేయడానికై ప్రజలను హెచ్చరించడం అవసరమని ఆమె పేర్కొన్నారు.

దేశంలో వస్తున్న చూడ్డులసుదృష్టిలో పెట్టుకొని, పత్రికలు విశ్వసించాలని శ్రీ రంగారెడ్డి సంపాదకులను సూచించారు.

పత్రికను ఆవిష్కరించిన పాల్కే అవార్డు గ్రహీత శ్రీ బి. ఎన్. రెడ్డి ప్రసంగిస్తూ ఈ పత్రిక, చలనచిత్ర పరిశ్రమను తీర్చుతాలని, తెలుగువారికి కీర్తి తేవాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పుంజరి వెంకటకృష్ణారావు, శ్రీ బి. ఎన్. రెడ్డిని పట్టువస్త్రాలతో సత్కరించారు. శ్రీ రెడ్డికి పాల్కే అవార్డు రావడం తెలుగు జాతికే గర్వకారణం అని ఆయన అన్నారు.

తొలుత 'వెండితెర' పత్రిక సంపాదకులు శ్రీ బి. ఏ. వి. పాండ్యా స్వాగతం చెప్పారు.

పత్రిక అభివృద్ధిని కోరుతూ జమున, విజయనిర్మల, కృష్ణ, జగ్గయ్య, సంగీత, డాక్టర్ సి నారాయణరెడ్డి, దాశరథి, విశ్వనాథ్ ప్రసంగించారు.

వ్యవసాయ రంగంలో ప్రగతికి ఎరువుల వాడకం ప్రతీక

గుంటూరులో 24—24—0 ఎరువును విడుదలచేస్తూ డి.ఆర్.ఎ. శ్రీ శర్మ అభివర్ణన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 13—మద్రాసు ఫెర్టిలైజర్సు సంస్థ ఉత్పత్తి చేసిన విజయ్ 24—24—0 ఎరువును నేటి సాయంత్రం స్థానిక వెంకటేశ్వర థియేటర్ పందిరిలో జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కె. ఎస్. శర్మ విడుదలచేస్తూ ఎరువులు కొడవద్ద గ్రామానికి చెందిన రైతుకు అందజేశారు.

ఈ సందర్భంగా శ్రీ శర్మ ప్రసంగిస్తూ ఎరువులు, పురుగుమందుల నియంత్రణ ఆవశ్యకతను దేశ ప్రగతికి దోహదనిని, కొత్త రకాల ఎరువులను కనుగొనడంతో అధికోత్పత్తిని సాధించవచ్చునని అన్నారు.

మద్రాసు ఫెర్టిలైజర్స్ మేనేజింగు డైరెక్టరు డాక్టర్ ఎస్. జాన్ ప్రసంగిస్తూ భాస్వరం అధికంగా అవసరంగల నేలలకు ఈ ఎరువు చక్కగా పని చేస్తుందని సత్రజ్ఞ, ఉదూరియా మాదిరిగా ఉండి, త్వరగా కరిగి ముఖ్యంగా వరి పంట అధిక దిగుబడికి దోహదం చేస్తుందని అన్నారు. రైతు సేవా పథకంక్రింద 11 మూర్తులను రూపొందించి, అధునిక పద్ధతి విధానంలో రకరకాల నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది గ్రామాలను తమ సంస్థ దత్తతతీసుకున్నదని, గుంటూరు జిల్లాలోని పల్నాడు తాలూకా, తొన్నవు గడ్డ గ్రామాలలో ఈ దత్తత జేయబడ్డాయని ఆయన అన్నారు.

ఎరువులను పొదుపుగా వాడడం మంచి తనివీ చేయనిదే ఎరువులను ఉపయోగించరని, మన రైతులు కూడా ఈ పద్ధతిని అనుసరించాలని అన్నారు.

అనేక ప్రాంతాలకు చెందిన డీలరు తమ సమావేశంలో దెలివరీ ఆర్డర్లను ఇవ్వడం జరిగింది.

ఈ సమావేశంలో మద్రాసు ఫెర్టిలైజర్సు మేనేజింగు డైరెక్టరు శ్రీ శ్రీనివాసన్, శ్రీ జాగర్లమూడి చంద్రమౌళి ప్రభృతి ప్రముఖులు పాల్గొన్నారు.

తొలుత మద్రాసు ఫెర్టిలైజర్సుకు చెందిన శ్రీ బి. కృష్ణశర్మ స్వాగత వచనాలు పలికారు. శ్రీ పి. కె. రాజు వందన సమర్పణ చేశారు.

గుంటూరు బజరంగ్ జ్యూట్ మిల్లు వేతనాల వివాదం పరిష్కారం

గుంటూరు, అక్టోబరు 13— స్థానిక బజరంగ్ జ్యూట్ మిల్సు యాజమాన్యానికి, కార్మికులకు మధ్య చిరకాలంగా వేతనాల సమస్యపై ఉన్న వివాదం జిల్లా కలెక్టరు ఘనత పరిశీలనా పరిష్కారమైనది.

జనవరి పరిశ్రమకు సంబంధించిన వేతనాల సంఘం సిఫారసు చేసిన విధంగా మిల్లులోని కార్మికులకు కనీస వేతనంగా నెలకు 300/- ఇవ్వడానికి ఈ పరిష్కారం పరిశీలనగా అంగీకరించడం జరిగింది.

జిల్లాకలెక్టరు ఏర్పాటుచేసిన యజమానులు, కార్మికుల ప్రతినిధుల సమావేశంలో ఈ మేరకు అంగీకరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా పోలీసు సూపరింటెండెంటు, కార్మికప్రతినిధులు, కాసనసభ్యులు శ్రీ జి. వి. ఆంజనేయ శర్మ, తెనాలిమండలి సభ్యుడు శ్రీ కన పర్తి నాగయ్య కూడా ఈ విషయంపై జరిగిన చర్చలలో పాల్గొన్నారు.

హుజూరునగరు క్లబ్బు రజతోత్సవాలు

హుజూరునగరు, అక్టోబరు 15— నల్లగొండ జిల్లా హుజూరునగరు పబ్లిక్ క్లబ్బును నిర్మించి సుమారు మూడు దశాబ్దాలు పూర్తయినందున ఈ ఏడు దాని రజతోత్సవాలను జరపవలెనని క్లబ్బు కార్యవర్గం వారు మొన్న నిర్ణయించారు.

ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ఆటల, సాంస్కృతిక సాహిత్య పోటీలను, వస్తు ప్రదర్శనశాలలను, పనిపిల్లల ఆరోగ్య పోటీలను, శిశుప్రదర్శనను నిర్వహించాలనికి నిర్ణయించినట్టు క్లబ్బు అధ్యక్షులు శ్రీ కె. వి. రెడ్డి తెలిపారు.

రజతోత్సవాల సందర్భంగా క్లబ్బు నిర్మాణంనాటి పెద్దలను సన్మానిస్తారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన ఉద్దేశ్యం-ప్రజాస్వామ్య సంరక్షణ

ప్రకటన

ఈ క్రింద తెలుపబడిన ఉద్యోగములకు, అభ్యర్థుల నుండి హామూలు కాగితములపై దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తులు క్రింది సంతకందారునకు 30-10-75 లోపుగా అందవలయును. అభ్యర్థులు, వయస్సు విద్యార్హతలు, మరియు అనుభవములు తెలుపవలయును.

1. సూపరువైజరు	స్కేలు, రూ.	430-20-650-25-800
2. డ్రాఫ్ట్స్‌మేన్ గ్రేడు II		340-16-532-18-640
3. డ్రాఫ్ట్స్‌మేన్ గ్రేడు III		290-11-400-15-520
4. అసిస్టెంటు స్థపతి		430-20-650-25-800
5. కర్వి డ్రాఫ్ట్స్‌మేన్		290-11-400-15-520

అర్హతలు :-

(i) ఇంజనీరింగు (సివిలు) నందు, ఏ భారతీయ విశ్వవిద్యాలయము నుండైనా డిగ్రీపొంది యుండవలయును, లేక

(ii) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరు (ఇండియా) వారిచే జరుపబడు అసోసియేట్ మెంబరు షిప్పు ఎగ్జామినేషనందు 'A & B' తరగతులలో ఉత్తీర్ణులై యుండవలయును, లేక

(iii) ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెక్నికల్ బోర్డు వారి డిప్లొమా ఇంజనీరింగు (సివిలు) పుండవలయును.

పట్టభద్రులకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఉద్యోగము నెం. 4:- క్రింద తెలుపబడిన శిల్ప శిక్షణా కేంద్రములలో ఉత్తీర్ణులై ఉండవలయును.

(i) తిరుపతి, మహాబలిపురము, లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే గుర్తింపబడిన యే ఇతర కేంద్రమునందుగాని, శిక్షణ పొందియుండవలయును.

(ii) దేవాలయ నిర్మాణమునందు కనీసం 5 సం॥ల అనుభవము శిల్ప శాస్త్రము మరియు, సంస్కృతమునందు విజ్ఞానము కలిగియుండవలయును. సర్టిఫికెట్ లేనివారు తమగా ఒకటి రెండు దేవాలయములు నిర్మించియుండవలయను. ప్లానులు, డ్రాయింగులు, ఎస్టిమేటులు తయారుచేయుట యందు కనీసం 5 సం॥ల అనుభవం గడించి ఉండవలయును.

(iii) 10 వ తరగతియందు పాస్‌కాని, లేక అందుకు సమానమైన విద్యార్హతతోపాటు, నాగర లిపి తెలుగునందు విజ్ఞానము కావలయును.

ఉద్యోగము 5:-

(i) 4వ ఉద్యోగమునకు తెలుపబడినట్లు

(ii) 4 వ ఉద్యోగమునకు (ii) నందు తెలుపబడిన అర్హతలు. మరియూ దేవాలయ నిర్మాణమునందు 3 సం॥ల అనుభవము డ్రాయింగు, ప్లానులు ఎస్టిమేటులు తయారుచేయుటయందు 3 సం॥ల అనుభవము.

(iii) 4 వ ఉద్యోగమునకు iii నందు తెలుపబడిన అర్హతలు

ఉద్యోగము-1. వయస్సు 1-7-75 నాటికి 28 సంవత్సరములు నిండియుండరాదు.

పట్టభద్రులు కానివారు 1-7-75 నాటికి 26 సం॥ లు నిండియుండరాదు. వెనుకబడిన తరగతులవారు, హరిజనులు గిరిజనులు వారికి వయో పరిమితి యందు మినహాయింపు కలదు.

ఉద్యోగముల నంఖ్య 2&3 : 1-7-75 నకు, 2 వ ఉద్యోగమునకు 30 సం॥ల, 3 వ ఉద్యోగమునకు 25 సం॥ల నిండియుండరాదు.

ఉద్యోగము 4 : 1-7-75 నాటికి 30 సం॥ల నిండరాదు.

ఉద్యోగము 5 : 1-7-75 నాటికి 25 సం॥ల వయస్సు పూర్తి అవకూడదు.

దరఖాస్తులు పుంజబడిన కవరుపై, ఏ ఉద్యోగమునకు పంపుచున్నది వివరముగా వ్రాసి, క్రింది అడ్రసునకు పంపవలయును.

(డి. శ్రీరాములు)
సూపరింటెండింగు ఇంజనీరు,
దేవాదాయ ధర్మదాయ శాఖ,
ఉమాదాగ్, హైదరాబాద్-500 001.

1212/Advt/75/10-10-75

వేలము నోటీసు

ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ డిపార్టుమెంటు

ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసు డిపార్టుమెంటుకు చెందిన, ఈ దిగువ నుదహరించిన, ఎనికిరాని బండ్లను (Condemned Fire Engines) రీజియనల్ ఫైర్ ఆఫీసర్ దక్షిణ ప్రాంతమువారి అధ్వర్యమున, క్రింద తెలుపబడిన ఫైర్ స్టేషనుల ఆవరణములలో, ఆయా తేదీలలో, బహిరంగముగా వేలము వేయబడును.

బండ్ల వివరములు	వేలమువేయు స్థలము	వేలమువేయు తేదీ కాలము
1. మోడెల్ ట్యాంకు యూనిట్ ఎ. పి. డి. 217 చెవర్‌లెట్ 1945 మోడల్.	గుంతకల్ ఫైర్ స్టేషను గుంతకల్ అనంతపురం జిల్లా	21-10-1975 ఉదయము 11 గంటలకు
2. ట్రైలర్ పంపు ఎ. పి. సి. 132 కవెంట్రీ క్లైమాక్సు 1942 మోడలు.	కడప ఫైర్ స్టేషన్ కడప జిల్లా	23-10-1975 ఉదయము 11 గంటలకు
3. ట్రైలర్ పంపు ఎ. పి. డి. 825 గొడివా 1955 మోడల్	ప్రొద్దుటూరు ఫైర్ స్టేషన్ ప్రొద్దుటూరు కడప జిల్లా	24-10-1975 ఉదయము 11 గంటలకు

షరతులు

1. పై నుదహరించిన ఎనికిరాని బండ్లు (Condemned Fire Engines) పైన తెలుపబడిన ఫైర్ స్టేషన్‌లలో ఉన్నవి. వేలం పాటలో పాల్గొనదలచిన వారు వాటిని ఉదయం 11-00 గం॥ల నుండి సాయంత్రం 3-00 గంటలవరకు తనిఖీ చేసుకొనవచ్చును.
2. వేలం పాటలో పాల్గొనదలచినవారు ఎర్నెస్ట్‌మనీ డిపాజిట్టు (Earnest Money Deposit) సొమ్ముకింద రు. 500-00 అక్షరాల ఐదు వందల రూపాయలు మాత్రము పాట ఆరంభించేముందు రీజినల్ ఫైర్ ఆఫీసరువారి దగ్గర జమకట్టి రసీదు పొందవలయును. ఈ డిపాజిట్టు సొమ్ము కట్టువారే వేలం పాటలో పాల్గొనుటకు అర్హులు.
3. వేలము పాటయందు గెలుపొందినవారు వెంటనే అక్కడికక్కడే వేలము సొమ్ము మొత్తములో 25 శాతము అమ్మకము ఎన్నులోసహా డిపాజిట్టు చేయవలయును.
4. వేలముపాటలో పాల్గొన్నవారి నుండి పుచ్చుకున్న ఎర్నెస్టు డిపాజిట్ సొమ్మును పాట పూర్తికాగానే వారికి (అంతిమ పోటీదారునికి తప్ప) రసీదు పుచ్చుకొని తిప్పి ఇవ్వబడును.
5. వేలము పూర్తికాగానే వెంటనే పాట మొత్తము సొమ్ములో పై చెప్పబడిన విధముగా 25 శాతము సొమ్ము చెల్లించిన యెడల ఎర్నెస్ట్ డిపాజిట్ సొమ్ము తుక్క పరచుకోబడుటయేకాక, ఆ శాలూకు బండ్లను తిరిగి వేలము వేయబడును. పాటదారుడు పై చెప్పిన సొమ్మును చెల్లించనియెడల డిపార్ట్‌మెంటుకు కలుగు నష్టము భర్తీ చేయుబాధ్యత పార్టీదే.
6. ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసు డైరెక్టరు వారి అమోదము పొందిన తర్వాతనే వేలము పాట ఖాయమగును.
7. ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసు డైరెక్టరు వారి అమోదం లభించిన వారమురోజులలోగా వేలముపాటలో గెలిచినవాడు వేలముపాట యొక్క మిగిలిన సొమ్మును 25 శాతము వేలము సొమ్ము చెల్లించి సదరు బండ్లను స్వాధీనము చేసుకోవలయును. అట్లు చేయనియెడల అంతకుపూర్వము వాడు చెల్లించిన 25 శాతము వేలము సొమ్ము వాపసు చేయబడదు, సదరు బండిని తిరిగి వేలము వేయుట వలన ప్రభుత్వానికి ఏదైనా నష్టము వచ్చిన, ఆ నష్టమునకు వాడు బాధ్యులు.
8. ఆంధ్రప్రదేశ్ డైరెక్టరు వారి అమోదము పొందిన తదుపరానే బండ్లను వేలము దారునకు స్వాధీనము చేయబడును.
9. పై షరతులను అవసరమైనచో మార్పు చేయబడును. వేలముపాట ప్రారంభించుటకు ముందుగా అవసరమైనచో ప్రభుత్వానుకూలతకొరకు మరికొన్ని షరతులు చేర్చబడును.
10. అందరు పోటీదారులకు పాట పూర్తిఅయిన తేదీనుండి బండి స్వాధీనము చేయబడు తేదీవరకు గల మధ్యకాలములో విడిభాగములు చెడిన లేక నష్టపోయినను డిపార్టుమెంటు ఏ మాత్రం బాధ్యత వహించదు.

బి. కృష్ణమూర్తి,
ప్రాంతీయ అగ్నిమాపక దళాధికారి,
దక్షిణ ప్రాంతము, అనంతపురము

1211/Advt/75/ 10-10-75

చిత్రజ్యోతి

చిత్రసమీక్ష :

అప్నే రంగ్ హజార్

ఒక్కొక్క మనిషి కొందరి తన స్వార్థంకోసం ఎన్నోఎత్తులు వేస్తుంటారు. ఎన్నో రంగులు మారుస్తుంటారు. అటువంటి వారే కింగ్ ప్రొడక్షన్స్ వారి ఈ చిత్రంలో కనిపిస్తారు.

మధుపుకు, త్రీకి దాసానుదాసుడైన సునీల్ అతడివారి దగ్గర ఎప్పటికప్పుడు అనేక ఎత్తులు వేస్తుంటే, తను మనసారా ప్రేమించిన మాంతో కూడా అతనిమీద ఒక ఎత్తు వేస్తుంది. మొత్తం వెనక ఒక కథ. వీరిద్దరు తమ జీవితాలను ఎలా సుఖవంతం చేసుకున్నది ఈ చిత్రంలో రసవత్తరంగా చిత్రీకరించబడింది.

చిత్రంలో నటించిన వారందరికి కొన్ని తరహాపాత్రలు దొరికాయి. ప్రతిఒక్కడు అవకాశాలకు పాత్రపోషణ కావిస్తే, ఏలాంబర్‌శాస్త్రిగా నటించిన అప్పానివి ప్రేక్షకులు మరచిపోలేరు.

సంజీవకుమార్, లీనా, దానీలు చక్కటి నటన ప్రదర్శించిన ఈ చిత్రానికి లక్ష్మీ ప్యారేలు సంగీతం సమకూర్చారు.

కొత్తతరహా చిత్రాన్ని నిర్మించిన రవిటాండన్ అభినందనీయుడు. ఇది వెర్రి దీపాలి కిడుపుల. — రై.

"సోగ్గాడు"లో సత్యనారాయణ

కృష్ణ - విజయనిర్మల నటించిన సంతానం-సౌభాగ్యం

"సంతానం-సౌభాగ్యం" షూటింగు, రీ-రికార్డింగ్, మిక్సింగ్ మున్నగు కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకొని, విడుదలకు సిద్ధమైంది. కృష్ణ, విజయనిర్మల, సావిత్రి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, ఛాయాదేవి, సుందరీబాయి, రత్న ప్రభృతులు నటించిన ఈ చిత్రాన్ని రవిరాజ్ కంబైన్స్ ఏకాకం క్రింద నిర్మాత శ్రీ కేశన జయరాజు నిర్మించారు. శ్రీ డి. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం, శ్రీరారకయమా ఫిల్మింస్‌వారు ఈచిత్రాన్ని విడుదల చేస్తారు.

ఈ చిత్రం తదుపరి నిర్మాత శ్రీ కేశన జయరాజు తమ తృతీయ కానుకగా రవిరాజ్ కంబైన్స్ బేనర్ క్రింద మరో సత్యని కుటుంబ గాథ గల చిత్రాన్ని వాణిశ్రీ, సత్యనారాయణ మున్నగు తారలతో నిర్మించడానికి పూనుకున్నారు. శ్రీ డి. ఎస్. ప్రకాశరావు దర్శకత్వం.

"దేవుడులాంటి మనిషి"లో నాగభూషణం, రాజబాబు

చిత్రసమీక్ష:

దున్నేవానిదే భూమి

కౌటాడు జమీందారు కొడుకు, పేద రైతు కొడుకు ఇద్దరూ బాల్యస్నేహితులు.

ఈ ఇద్దరు స్నేహితులకు భూమి విషయంలో అభిప్రాయభేదాలువచ్చి, అవి ఇతరుల జోక్యంవల్ల మరింత ఎక్కువై ఇద్దరిమధ్య అగ్నిపర్వతం ఏర్పడుతుంది.

చివరకు భూమి దున్నేవానిదా, అది కారణంలేని అహంకారంతో, ఆ అహంకారంతో తమదే పైచెయ్యి అని నిరూపించుకొనేవారిదా అన్న విషయాన్ని కడుపుబ్బ నవ్వించే హాస్యంలో, చిత్ర విచిత్ర సంఘటనలతో సరసరభరితంగా ఈ నాటి ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా నిర్మించిన చిత్రం దున్నేవానిదే భూమి.

ఈచిత్రంలో పద్మశ్రీ శివాజీ గణేశన్, జయశంకర్, నంబియార్, తెలుగుతారలు విజయనిర్మల, గీతాంజలి, పండరీబాయి మొదలైన వారితోపాటు పద్మశ్రీ బి. సరోజాదేవి, నాగేష్ నటించి చిత్రవిజయానికి తోడ్పడ్డారు.

శ్రీ మహావీర్ కంబైన్స్ సమర్పించిన అమ్మాపిక్చర్స్‌వారి ఈ చిత్రంనిర్మాత కుర్రా అమ్మేశ్వరరావు. ఎ. పి. త్రిలోక్ చందర్ దర్శకత్వంలో తయారైన ఈ చిత్రానికి ఎం. ఎస్. విశ్వనాథం సమకూర్చిన సంగీతం ఉత్తమంగా వుంది. శ్రీ మహావీర్ పిలింస్ రిలీజ్.



ఇవుడు నెల సరి రు. 5/-. వాయిదా పద్ధతిపై ప్రపంచ పెంది సౌండ్ సింగర్ మేజర్ ట్రాన్సిస్టర్లు కొనండి. గ్యారంటీ ఇవ్వబడినది. హై ఫిడిలిటీ మేడ్. ధర రు. 275/-లు మాత్రమే. కానుగోలుదారు పూర్తి పేరు, పరిపూర్ణ అడ్రసు హిందీలో లేదా ఇంగ్లీషులో వ్రాయగలరు పంపాలి.

GERMAN AGENCIES AJV
Gandhinagar, Delhi 110 031

గొప్ప ప్రారంభోత్సవము

హైకో ఫ్యాబ్రిక్స్

107 వ విక్రయశాల	మ	108 వ విక్రయశాల
ఉ. 10-00 గంటలకు	రి	మ. 12.15 గంటలకు
పెద్దాపురంలో	యు	పుండపేటలో

ది. 16-10-1975 గురువారంనాడు

ఆంధ్రప్రదేశ్ రిసోర్సుశాఖామాత్యులు శ్రీ వి. కరుణాకర్రెడ్డిగారు ప్రారంభించెదరు

శ్రీమతి ఎస్. విజయ లక్ష్మిదేవి ఎం.ఎల్.ఏ. గారు అధ్యక్షత వహించెదరు.

శ్రీ బి. శ్రీరాములు, బి.ఎస్‌సి., ఎల్.ఎల్.బి., చైర్మన్.



అతిత్వరలో!
వస్తున్నారు మీఅభిమాన నటీనటులు.
కల్పనా సమర్పణలో
ధనేంద్ర-సంజీవ్‌కుమార్ ప్రేమాభిషేక
మెహబూబ్ * రంజిత * హెలెన్ * జగదీప్
నటించిన
ధర్మపత్నీ పోట్లాట
నిర్మాతలు మెహర్‌ధాలి
మరియు నామిలి
శుక్రనాయుడు
కథ చిత్రభారతిఖుర్షీ
మాటలు చిత్రభారతిలలిత

హైబ్రెడ్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్,

హైఫెడ్ హేచరీని తిరిగి హైలైన్ కుటుంబము లోనికి

ఆహ్వానిస్తోంది

మరి మీరు !

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హైలైన్ W 36

5 ఉత్తమ లక్షణాలు

. గ్రుడ్లు పెట్టు జీవన పరిమాణము - 94%
.. సంవత్సరమునకు గ్రుడ్లు పెట్టు పరిమితి - 275
... గ్రుడ్లు పెట్టు హెచ్చు స్థాయి - 96%
.... డజను గ్రుడ్లకు మేత - 1.8 Kgs.
..... సాధువైనది, గ్రుడ్ల పెంకు దళసరి కల్గినది, గట్టి రెట్ట వేయునది - పంజరాలకు ప్రవేశించబడినది, - డీపులిట్టడుచుడ్డరి జాతుమైనది.

నేటి అన్ని కోళ్ళ జాతులలో మేటి అయినది

Hy-Line CHICKS హైలైన్ కోళ్ళ పెంపకం

: వివరములకు :

హైఫెడ్ హేచరీ, 877, రసూల్ రోడ్డు, హైదరాబాదు-500 001.

Grams : HYFED. Phone : 44683, 41206, 51461.

అన్నిరకములైన మిల్లు వస్త్రములకు, ఆధునిక వస్త్రములకు అధునాతన షో రూమ్

శ్రీ టెక్స్‌టైల్స్ సెంటర్

కు విచ్చేయండి.

బీసెంటు రోడ్, విజయవాడ.



కీ॥శే॥ శ్రీ పాంచజన్యం రాజమోదిని రాత్రినివాసం ఉదయం ది 9-10-75 ఉ॥ 4 గం॥లకు శ్రీమతి పోలవరపు వెంకటాదమ్మగారు స్వర్గస్థులైరి. దశదినము 19-10-75 ఆదివారం జరుపబడును.

ఇట్లు - తమ్ములు :
నందమూరి అష్టనివాసు, సత్యనారాయణ, లక్ష్మయ్య, వెంకటక్రిష్ణయ్య
నందమూరి అంకమ్మ (చుమోత్రి)
.. రామకృష్ణ ఉదయభాస్కరరావు
(పసుమర్రు) విజయలక్ష్మి (పసుమర్రు)
నందమూరి శ్రీనివాస్, (మొదినవసమర్రు)
భవానీశంకరప్రసాద్ (..)

కొ॥ శ్రీనివాసు, నందమూరి
ది. 16-10-75. ..

వర్గీకృత ప్రకటనలు

కొబ్బరి మొక్కలు

3 సంవత్సరములలోపాయు పొట్టిజాతి కొబ్బరి మొక్కలు అమ్మకమునకు వున్నవి. దళయువాడు S.A.H. నర్సరీ ప్రో॥ రా॥ A. అన్నపూర్ణయ్య, దాదదేవర వర్గ, దివిసాలాకా, కృ.జి. పిన్:521120

వేలం నోటీసు

శ్రీమతి సింగరెడ్డి వెంకటరత్నమ్మ, గుంటూరు శ్రీనివాసా ఫైనాన్సు కార్పొరేషన్ వారికి హైర్ ఎర్చేజ్ ఎగ్రిమెంటు క్రింద వున్న A.P.G. 7441-మోడల్ 1968, టి.యం.చెంప్ లారీని సదరు వెంకటరత్నమ్మగారు మా కంపెనీ దాకీ చెల్లించనందున శనక్కాయలంపాడు వీధి-కొత్తపేట-గుంటూరులోవున్న శ్రీనివాసా ఫైనాన్సు కార్పొరేషన్ ఆఫీసు ఆవరణలో ది. 31-10-75 శుక్రవారం సాయంత్రం 3-00 గంటలకు బహిరంగ వేలములో వేలం పద్ధతుల ప్రకారం విక్రయించబడును. ఆ రోజు వేలంపాటలో పాల్గొనదలచినవారు 20 వ తేదీ నుండి మా ఆఫీసు పనిచేయు వేళలలో లారీని తనిఖీ చేసుకొనవచ్చును. ఇట్లు,

శ్రీనివాసా ఫైనాన్సు కార్పొరేషన్,
ది. 16-10-75. గుంటూరు.

అమ్మకము

పి ఈస్ట్ కోస్ట్ ఫుడ్ ప్రొడక్ట్సు లిమిటెడ్
రాజేంద్రనగర్

పై కంపెనీ యొక్క ఈ దిగువ నుదహరించిన అస్థులు అమ్మబడును. కంపెనీ యొక్క సర్వసభ్య సమావేశంలో ది. 26.9-1975 న శుక్రవారం ఉదయం 10-30 గంటలకు జరిగిన వారి సమావేశములో అసాధారణ తీర్మానము గావించారు. సదరు అస్థులను కొనగోరువారు వాటిని జాబేంద్రిలో బ్రంటరోడ్డు నుండి ట్రస్టా సిమెంటు రైల్వే హాల్ట్ రోడ్డు లారీ కంపెనీ యొక్క ఆవరణయందు ఆఫీసు పనిచేయు రోజులలో తనిఖీ చేసుకొనవచ్చును. కొనగోరు వారు తమ అక్షర్ జెక్ పెంటు లారీలు నుండి వారం రోజుల లోపల వారియొక్క ఆర్డర్స్ పంపగోరవలెను. ఆర్డర్సులో పాటు వారు ఆర్డర్సుపై 3% సొమ్ము డిపాజిట్ డ్రాఫ్టు ద్వారా ది ఈస్ట్ కోస్ట్ ఫుడ్ ప్రొడక్ట్సు లిమిటెడ్, పి. బి. నెం. 128, కొత్తపేట, గుంటూరు-1 వారికి పంపవలెను.

అస్థుల వివరములు :

i మూడు గిన్నెలు మొత్తం వైశాల్యం సుమారు 22,000 చ. అ.

ii భారీ స్థంభం సుమారు 2 ఎకరాల విస్తీర్ణము.

iii ఎలక్ట్రిక్ ట్రాన్స్ ఫార్మర్ 250 KVA వాటి పరికరములతోసహా.

పైన నుదహరించిన అస్థులు ప్రస్తుతము M/S ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఎస్టేట్స్ ఏజెన్సీ, జాబేంద్రి వారికి అద్దెకి ఇవ్వబడియున్నవి.

బోర్డువారి ఆదేశంతో
ఫర్ ది ఈస్ట్‌కోస్ట్ ఫుడ్ ప్రొడక్ట్సులిమిటెడ్
(సం) మద్దిరంగనాతకాయి,
డైరెక్టరు.

ఎయిర్-ఇండియా మీకోసం ప్రతివారం అరవై ఎయిరు సర్వీసులను సమకూరుస్తోంది 5 ఖండాలకూ

13 యూరోప్

యూరోపు వారానికి 13 సర్వీసులు లండనకు? రొమ్మరి 747 విమానాలు నిత్యంగా ఉంటాయి. వానిలో మూడు శుక్రవారం, శనివారం, మంగళవారాలలో శ్వారితంగా చేర్చేయబడు. మరో అరు విమానాలు రోమ్, పారిస్ లేక ఫ్రాంక్‌ఫర్ట్ ద్వారా మీకు సవివరంగా వెళ్ళేందుకు. అంతేకాదు రెండు 707 విమానాలు జెనీవా గుండా, మాస్కోకు? రెండు 707 విమానాలు.

7 న్యూయార్క్

న్యూయార్కుకు ప్రతి వారానికి 7 సర్వీసులు. ప్రతి రోజు ఒక 747 విమానం, మధ్య ప్రాచ్య దేశాలు మరియు యూరోప్ మీదుగా వస్తుంది. ప్రత్యేకమైన మా ఎక్స్‌కర్షన్ టికెట్ ఖరీదుపైన మీరు న్యూయార్కుకు వచ్చివస్తుంటే మీరాక పోకలకు ఒకసారి వెళ్ళేందుకయే ఖరీదుకన్న తక్కువ వదుతుంది.

3 మాస్కో ఆఫ్రికా

మాస్కో ఆఫ్రికాకు వారానికి 3 సర్వీసులు శుక్రవారంనాడు తప్పనిసరి రైరోజు ఒక 707 విమానం! అలా కాదనుకుంటే, ఆదివారం, సోమవారాలలో అర్జెస్ ఆఫ్రికా మీదుగా ఉంది.

10 దక్షిణ పూర్వ ఆసియా

దక్షిణ పూర్వ ఆసియాకు ప్రతి వారానికి 10 సర్వీసులు. అరు 707 విమానాలు తప్పకుండా మేగంతో బ్యాంగ్‌కాక్‌కు వెళుతున్నాయి. నాలుగు సింగపూర్‌కు, కులాలంపూర్ లేక జకార్తాకు? ఒక్కొక్క రోజుకు ఒక 707 విమానం.

6 జపాన్

జపాన్‌కు వారానికి 6 సర్వీసులు. నాలుగు 707 విమానాలు హాంగ్‌కాంగ్ మీదుగా టోకియోకు, రెండు విమానాలు ఓసాకాకు.

22 మధ్యప్రాచ్యదేశాలు

మధ్యప్రాచ్యదేశాలకు ప్రతి వారం 22 సర్వీసులు. దీనర్థం? అయిదు 747 విమానాలు వెళ్ళేందుకు నిత్యంగా! ఇదెలాగంటే? మధ్యధరాలోకు మీదుగా నాలుగు 747 విమానాలు మరియు రెండు 707 విమానాలు ఉదయము నాలుగు 707 విమానాలలో దేనిలోనైనా సరే ప్రయాణించేయండి. బహరెయిన్, మస్కట్‌కు మూడు సర్వీసులు: ఆబూదాబి, కెయిరో లేక టెహరాన్‌లలో ఒక్కొక్కదానికి రెండు సర్వీసులు. అంతేగాదు, ఎథెన్స్, రోమ్, ఫ్రాంక్‌ఫర్ట్‌లలో ఒక్కొక్క రోజుకు ఒక 707 విమానం కూడా వెళ్ళేస్తుంది.

2 మోరిషస్

మోరిషస్‌కు వారానికి 2 సర్వీసులు. రెండు 707 విమానాలు, పి.పారమ్‌లో వని లేకుండా. మరింకా... ఎక్స్‌కర్షన్ టికెట్ ఖరీదుపై 37% తగ్గింపు. ఒక్కరైనా సరే లేక నలుగురు అంత కన్న ఎక్కువ ప్రయాణీకులు సమూహంగా వెళుతున్నారే అదా అయిన పర్యటన సదుపాయాలు కూడా ఉన్నాయి.

2 ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియాకు వారానికి 2 సర్వీసులు. పెర్త్‌కు? సిడ్నీకు? సింగపూర్ మీదుగా రెండు 707 ఎక్స్‌ప్రెస్ విమానాలు. ఆక్లాండ్‌లో ప్రిడ్‌బేర్ మెల్‌బోర్న్, అల్యాంగ్ లేక పిలీలకు ప్రయాణాలను కలిపే అనువైన విమానాలు ఉంటాయి.

ఎయిర్-ఇండియా
ఎగ్జిబిషన్ ఎయిర్ లైన్

విలేకరులకు బస్‌కన్సెషన్ పాస్‌లు

తిరుపతిలో ఆర్. టి. సి. చైర్మన్‌చే పంపిణీ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, అక్టోబరు 15— తిరుపతి జర్నలిస్టుల అసోసియేషన్ ఇక్కడ ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర రోడ్ రవాణా కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నరసింగరావు స్థానిక జర్నలిస్టులకు ఆర్. టి. సి. బస్సులలో ప్రయాణం చేయడానికై కన్సెషన్ పాస్‌లు పంపిణీ చేశారు. ఆర్. టి. సి. బస్సులను సమర్థంగా నడిపి సంస్థకు మంచిపేరు తీసుకొనిరావాలని తాము కోరుకొంటున్నట్టు ఆయన తెలియచేశారు.

తమ కార్పొరేషన్‌లో అంతర్భాగంగా వున్న జర్నలిస్టులకు ఫ్రీపాస్‌లు ఇవ్వాలన్న ఉద్దేశం మేనేజ్‌మెంట్‌కు వున్నట్టు శ్రీ నరసింగరావు తెలిపారు.

20 లక్షలకుపైగా ఖర్చుపెట్టి తిరుపతి బస్ స్టేషన్‌ను అభివృద్ధిచేయాలని, ఈ బస్ స్టేషన్‌కు ఆనుకొని వున్న 10 ఎకరాల స్థలాన్ని ఖరీదుచేయాలని ఆర్.టి.సి. అభిలషిస్తున్నదని డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ అనంత తెలిపారు.

ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ చంద్రశేఖరం అధ్యక్షత వహించగా, రైల్వేసలహా సంఘం మాజీ, తదితర ప్రాంతీయ, రాష్ట్ర స్థాయిలో సలహా సంఘాలు ఏర్పాటుచేయాలని ఆర్.టి.సి. చైర్మన్‌కు సూచించారు. ఈ ఏర్పాటువల్ల రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌కు ఎంతో ప్రయోజనం వుంటుందని అన్నారు.

తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ నిడిగిరి రామానుజులు ప్రసంగిస్తూ, దేవస్థానం బస్సులను ఆర్. టి. సి. తీసుకున్న తరువాత అవి సమర్థంగా నడుస్తున్నాయని వాటిలో ప్రయాణించే యాత్రికులు బస్సు టిక్కెట్ల కోసం బస్‌స్టాండులో గంటలకొలది వేచి వుండవలసిన పరిస్థితి తప్పిపోయినందుకు ఎంతో ఆనందిస్తున్నారని అన్నారు.

తొలుత శ్రీ పుల్కంటి వెంకటరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు శ్రీ రామారావు వందన సమర్పణ చేశారు.

నెల్లూరు జిల్లా కోట గ్రామంలో సంగీత నృత్య కళాశాలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంగా జరిగిన సభలో ఉపన్యసిస్తున్న సినీ నటిమణి శ్రీమతి జమున రమణారావు. వేదికపై ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి, సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డిలను ఫొటోలో చూడవచ్చు.

వ్యవసాయానికి విద్యుత్ సప్లయిలో 28 కోట్లు నష్టం

—శ్రీ నార్ల తాతారావు వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, అక్టోబరు 15— రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు వ్యవసాయరంగానికి సప్లయి చేసే విద్యుచ్ఛక్తివల్ల ఏటా 28 కోట్ల రూపాయల నష్టం వస్తున్నదని, పారిశ్రామిక వినియోగదార్ల నుంచి కొత్త రేట్ల ప్రకారం వసూలుచేస్తున్న బిల్లుల మిగులు మొత్తాల ద్వారా వ్యవసాయ పారిశ్రామికసర్వీసుల ఆర్థిక పరిస్థితి మెరుగుపరచే అవకాశం వున్నదని విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ నార్ల తాతారావు అన్నారు. కొత్త జనరేటింగ్ సెట్లు ఏర్పాటు చేయడంద్వారా ప్రతి తాలూకాలో కనీసం అయిదు గ్రామాలకు అయినా విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలన్న ఉద్దేశం వున్నదని ఆయన చెప్పారు.

1970వ సంవత్సరంలోపల రాష్ట్రంలోని శ్రీశైలం దిగువ నీలేరు ప్రాజెక్టులు లాంటి కొన్ని హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులు, విజయవాడ థర్మల్ స్టేషన్ మొదలైనవాటి నిర్మాణాన్ని పూర్తిచేసి విద్యుత్తు ఉత్పత్తి కనీసం 850 మెగావాట్లనుంచి రెండువేల మెగావాట్లకు పెంచడం జరుగుతుందని శ్రీ తాతారావు పేర్కొన్నారు.

దక్షిణ భారతంలో నెలకొల్పతలచిన సూపర్ థర్మల్ స్టేషన్‌ను ఆంధ్రప్రదేశ్‌లోనే ఏర్పాటుచేయవలసిన అవసరం గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వానికి నివేదించుతున్నట్టు ఆయన తెలిపారు. సూపర్ థర్మల్ స్టేషన్ సుఇక్కడనే ఏర్పాటుచేయాలని రాష్ట్రం కోరుతున్న కోర్కె వ్యయమైనదని శ్రీ తాతారావు చెప్పారు.

శ్రీ నార్ల తాతారావు మొన్న నెల్లూరు జిల్లా కోట సమితిలోని తిక్కవరం, చిల్లకూరు గ్రామాల విద్యుచ్ఛక్తి సప్లయికి ప్రారంభోత్సవంచేశారు. ఆ రాత్రి కోటలో జరిగిన విద్యుచ్ఛక్తి వినియోగదార్ల మహాసభలో కూడా ఆయన ప్రసంగించారు.

తొలుత కోట సమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ముఖ్యఅతిథికి స్వాగతం చెప్పి గతనాలుగేళ్ళుగా పంటలు పండని గ్రామాలకు మినిమం గ్యారంటీ బిల్లులు మాఫీ చేస్తూ వాటికి రిమిషన్ మంజూరుచేయాలని కోరారు.

శాసనసభ్యుడు శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ, నెల్లూరు మిసిల్లస్టర్ ఏర్పడకం త్వరలో అమలు జరిగేటట్టు చూడాలని గూడూరు, కోట మినిపారంస్కీమ్‌ను చేపట్టే విషయం గురించి గ్రామీణ విద్యుచ్ఛక్తి కార్పొరేషన్‌కు వివరించాలని తూర్పు కోస్తాలోని వెస్ట్ గ్రామాల విద్యుదీకరణ క్రమం అమలుకు కార్పొరేషన్ బర్యలు తీసుకొనేటట్టు ప్రయత్నించాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ శ్రీ తాతారావును విజ్ఞప్తిచేశారు.

ఈ ప్రాంతంలోని పాత ఎలెక్ట్రిక్ స్థంభాల స్థానంలో కొత్తవాటిని వేసి మీటర్లు సప్లైచేయాలని ఆయనను కోరారు. సర్వశ్రీ వేణుగోపాలరెడ్డి, టి. రామరాఘవరెడ్డి, టి.వి. రమణారెడ్డి, వి. రామతుంద్రారెడ్డి, దువ్వూరు దశరథరామిరెడ్డి ప్రభృతులు మాట్లాడారు.

జొన్నలగడ్డలో కళాశాల విద్యార్థుల సేవా శిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసారావుపేట, అక్టోబరు 15 — స్థానిక ఎస్. ఎస్. ఎన్. కాలేజి, ఎస్. ఎస్. ఎస్. యూనిట్ విద్యార్థులు ఇక్కడకు రెండు మైళ్ళ దూరాన వున్న జొన్నలగడ్డ గ్రామంలో పది రోజుల సేవా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డిస్ట్రిక్ట్ అడిషనల్ మెడికల్ హెల్త్ ఆఫీసరు డాక్టరు ఎన్. వెంకటసుబ్బయ్య దీనికి ప్రారంభోత్సవం చేశారు.

పంచాయతీ సర్పంచ్ శ్రీ సంధ్యాల కోటిరెడ్డి జెండాను ఎగురవేశారు. సమితి జనరల్ సభ్యులు శ్రీ డి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

క్యాంపు అధికారి శ్రీ జె.ఎస్. భార్గవ తొలుత నిర్వహించవలసిన కార్యక్రమాలను వివరించారు.

కాలేజి కమిటీ ప్రెసిడెంటు శ్రీ కపిలవాయి కాశీరామారావు, సమితి ప్రెసిడెంటు శ్రీ కె. వెంకటేశ్వరరెడ్డి, బి. డి. ఓ. శ్రీ అర్జునరావు, ప్రిన్సిపాల్ శ్రీ కె.ఎ. రమణయ్య గ్రామ పరిశుభ్రత, రోగనివారణ, మొక్కల పెంపకం కార్యక్రమాల నిర్వహణ ద్వారా యువకులు నిర్వహించవలసిన సేవా కార్యక్రమాలను విజయవంతం చేయడానికి గ్రామస్థులు సహకారాన్ని కోరారు.

గాంధీ జయంతి

నరసరావుపేట, అక్టోబరు 15—గాంధీ జయంతి సందర్భంగా లయన్ క్లబ్ క్లబ్బు, రోటరీ క్లబ్బు సంయుక్తంగా ఏర్పాటుచేసిన సభలో హిందూ గర్ల్స్ హైస్కూలు ప్రధానోపాధ్యాయిని శ్రీమతి జి. ప్రభావతి, పత్రికా రచయిత శ్రీ వాటిమళ్ళ స్వామినాయుడు, మహాత్ముని జీవిత విశేషాలను, ఆయన సిద్ధాంతాలను వివరించారు. సభకు శ్రీమతి కె. గృహలక్ష్మి అధ్యక్షత వహించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు మేధావుల.

విద్యార్థుల తోడ్పాటు

కర్నూలు జిల్లా ఫాసిస్టు వ్యతిరేక సభలో కేంద్ర మంత్రి శ్రీ రఘునాథరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, అక్టోబరు 15— ప్రధాని 20 అంశాల ఆర్థిక పథకాన్ని బలవరచడం ద్వారా దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి మొన్న ఇక్కడ జరిగిన కర్నూలు జిల్లా ఫాసిస్టు వ్యతిరేక సభలో మేధావులను, విద్యార్థులను విజ్ఞప్తి చేశారు.

ఈ అభిప్రాయాలు వెలిబుచ్చినవారిని కమ్యూనిస్టులుగా చిత్రీకరించవలసిన అవసరం లేదని, దేశ క్షేమాన్ని కోరేవారందరూ ఇట్టి అభిప్రాయాలనే కలిగి వుండాలని ఆయన ఉద్బోధించారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకోసం వియత్నాం ప్రజలు కొన్ని సంవత్సరాలుగా జరిపిన పోరాటాన్ని గురించి ఆయన వివరించారు. వియత్నాం యుద్ధంలో అమెరికా 15 వేల కోట్ల డాలర్లు ఖర్చు చేసిందని, అదిచ్చుటలో ఇండియా ఏటు పంచవర్ష ప్రణాళికలను అమలుజరిపి వుండేదని ఆయన అన్నారు.

ఆర్థిక అస్థిరత వున్నచోట్ల ఫాసిజంతరిద్దడం సహజమని ఆయన అన్నారు. స్వార్థపరులు ప్రస్తుత అవకాశాన్ని తమ స్వార్థానికి వినియోగించుకొనకుండా అప్రమత్తతలో వుండాలని శ్రీ రఘునాథరెడ్డి హెచ్చరించారు.

పెట్టుబడిదారుల ఆధీనంలో వున్న పత్రికలు ప్రజాభిప్రాయాన్ని పెడత్రోవ పట్టించకుండా జాగ్రత్త వహించాలని ఆయన అన్నారు.

సి.బి.ఎ. కార్యకలాపాలను ప్రజలు జాగ్రత్తగా గమనించాలని కూడా ఆయన హెచ్చరించారు.

సభకు జిల్లా శాంతి సమితి అధ్యక్షుడు శ్రీ ఎ.ఎస్.ఆర్. గుప్తా అధ్యక్షత వహించారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య అధ్యక్షతవహించి ప్రధాని ఫరదిదాదితుల సహాయ నిధికి కొంత మొత్తాన్ని విరాళంగా ఇవ్వవలసిందిని మొదటి బహుమతిగ్రహీతను కోరారు.

స్వాస్థ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రజాస్వామ్య వాదులపై కలదని అన్నారు.

ఈ సభలో అఖిలభారత యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సురవరపు ఫుదా కరరెడ్డి, ప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు శ్రీవై.వి. కృష్ణారావు, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాలాది రాదయ్య, కాసస సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి, శ్రీ పి. వి. రాఘవయ్య ప్రభృతులు ప్రసంగించారు.

సభా ప్రారంభంలో పాణ్యం సిమెంట్స్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. రామిరెడ్డి స్వాగతం చెప్పారు.

కర్నూలు సమితి అధ్యక్షుడు శ్రీ ఎస్. రమణమిరెడ్డి రాజకీయ, ఆర్థిక తీర్మానాలను ప్రతిపాదించగా ఈ మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీకాకుళం జిల్లా కోఆపరేటివ్ బ్యాంకి కొత్త అధ్యక్షునికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, అక్టోబరు 15— సర్వశ్రీ గార్ల శ్రీరాములునాయుడు, తంగిన సత్యనారాయణల జిల్లా కోఆపరేటివ్ బ్యాంకి, భూమి తనఖా బ్యాంకుల అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా వారిని సన్మానించడానికి ఇటీవల ఇక్కడ అంజనేయ థియేటర్‌లో ఏర్పాటైన అభినందన సభకు రాష్ట్ర పుడిదుం ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రసంగిస్తూ ఏ విధానమైనా ప్రజల అవసరాలకు అనుగుణమైనదిగా వుండాలని రాజకీయాలలో క్రమశిక్షణారాహిత్యం పనికిరాదు అని అన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయడానికి జరిగిన యత్నాలను గురించి ఆయన ప్రస్తావించి ఖండించారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకి, భూమి తనఖా బ్యాంకుల నూతన అధ్యక్షులను రాష్ట్ర మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు అభినందించారు.

ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు తోడ్పడవలసి ప్రజలను విజ్ఞప్తి చేశారు.

పంథాధార ప్రాజెక్టు త్వరలో చేపట్టడానికి కారకులు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అని మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు పేర్కొంటూ ఆయన శ్రద్ధాసక్తులను ప్రస్తుతించారు.

తొలుత శ్రీ డి. గణపతిరావు సభికులకు స్వాగతంచెప్పారు. శ్రీ తంగి సత్యనారాయణ తమకు జరిగిన సత్కారానికి ఉపకారితిని సమాధానంచెప్పారు. శ్రీ డి. గణపతిరావు వందన సమర్పణచేశారు.

చిత్తూరులో బియ్యం, ధాన్యం నిల్వల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, అక్టోబరు 15— చిత్తూరు ఆర్. డి. ఓ. శ్రీ గిరీశ్లాల్ గత నెల 28 న ఒక స్థానిక వర్తకుని వద్దనుంచి 12 బస్తాల బియ్యం నిల్వలను స్వాధీనం చేసుకున్నారు. సివిల్ సప్లయిస్ తహసీల్దారు, ఎర్రనల్ అసిస్టెంట్ ఇక్కడ జరిపిన దాడులలో బియ్యం బస్తాల ధాన్యం నిల్వలను వశపరచుకున్నారు.

మహిళా పరద బాధితుల సహాయ కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, అక్టోబరు 15— వివిధ మహిళా సేవా సంస్థల ఆధ్వర్యాన శ్రీమతి ప్రేమలత గుప్త చైర్మన్‌గా "మహిళా పరద బాధితుల సహాయ కమిటీ" ఇటీవల ఇక్కడ ఏర్పాటుఅయింది.

మిగతా కార్యవర్గ సభ్యులు, కార్యదర్శి-శ్రీమతి విమలాదేవన్, కోశాధికారి శ్రీమతి ఎస్. ఎన్. రెడ్డి.

పరద బాధితుల సహాయానికి నగదు గాని, వస్తువులుగాని ఇవ్వవలసిందిగా ఈ కమిటీ పాఠులకు విజ్ఞప్తి చేసింది. విరాళాలు—కార్యదర్శి, మహిళా పరద బాధితుల సహాయ కమిటీ, 'కేర్ ఆఫ్, మహిళా సమజీవన్ మండల్, రాంకోటి, హైదరాబాద్ అనే అడ్రస్‌కు పంపించవచ్చు.

మొయిన్ ఉద్దౌలా గోల్డ్ కప్ హైదరాబాద్ జట్టు కైవసం

హైదరాబాద్, అక్టోబరు 15—మొయిన్ ఉద్దౌలా గోల్డుకప్‌ను హైదరాబాద్ జట్టు గెలుచుకొన్నది. నిన్న ఇక్కడ జరిగిన ఫైనల్స్‌లో హైదరాబాద్‌లో ×I జట్టు జె. కె. స్పోర్ట్స్ క్లబ్ జట్టును లంచ్ విరామ సమయం తర్వాత 80 నిమిషాలకు మూడు వికెట్ల తేడాతో ఓడించింది.

1965 లో స్టేట్‌బ్యాంకి జట్టును ఓడించి హైదరాబాద్ జట్టు ఈ ట్రోఫీని గెలుచుకొన్నది.

స్కోర్: జె.కె. స్పోర్ట్స్ క్లబ్: 179. 159: హైదరాబాద్ ×I: 8 వికెట్లకు 201 (90 ఓవర్లు). 7 వికెట్లకు 138.

రెస్టు ఆఫ్ ఇండియా జట్టు కెప్టెన్‌గా బేడీ

అక్టోబర్ 31 వ తేదీ నుంచి నాగపూర్‌లో జరగనున్న ఇరానీ కప్ క్రికెట్ పోటీలో రెస్టు ఆఫ్ ఇండియా జట్టు కెప్టెన్‌గా బిషన్‌సింగ్ బేడీని ఎన్నికచేశారు. ఈ జట్టు రంజీట్రోఫీవిజేతలైన బొంబాయి జట్టుతో పోటీపడుతుంది.

కొత్తగా ఏర్పడిన సెలక్షన్ కమిటి నిన్నసాయంత్రం సమావేశమై ఈ క్రింది అటగాళ్ళను ఎన్నికచేసింది.

బిషన్‌సింగ్ బేడీ (కెప్టెన్), గోపాల్ బోస్ (బెంగాల్), మదన్‌లాల్, వెంకటసుందరం (తర్లీ), జి. ఆర్. విశ్వనాథ్, బిచేష్ ఎచేల్, కిర్మాణీ, ప్రసన్న (కర్ణాటక), అన్వార్‌పేర్ (మహారాష్ట్ర), అత్విన్ మిన్నా (పంజాబ్), ఎ. డి. గైక్వాడ్ (బరోడా).

12 వ ఆటగాడు: సంజయ్ దేశాయ్ (కర్ణాటక). రిజర్వు: బర్మన్ (బెంగాల్), భారతరెడ్డి (తమిళనాడు).

హైదరాబాద్ జట్టు కెప్టెన్‌గా జయసింహ

ఆంధ్రప్రదేశ్‌లో అక్టోబరు 18 నుంచి జరగనున్న దక్షిణ మండలం రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో పాల్గొనే హైదరాబాద్ జట్టుకు ఎం. ఎల్. జయసింహ నాయకుడు.

ఈ జట్టులో మిగతా సభ్యులు: ఎం. ఎ. కె పటౌడీ, అబిద్ అలీ, పి. కృష్ణమూర్తి, నాసిర్ మెహతా, అమ్రుల్ హైదరాబాద్, అక్టోబర్ 15— ఇక్కడ జరుగుతున్న దక్షిణమండలం బాస్కెట్‌బాల్ పోటీలలో కర్ణాటక జట్టును కేరళ 81-63 తేడాతో ఓడించింది. మరొక పోటీలో హైదరాబాద్ జట్టు ఆంధ్రను 127-67 పాయింట్లతో ఓడించింది.

ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలకుదక్షిణ మండలం జట్టు

తిరుపతి, అక్టోబర్ 15— గుంటూరులో జరుగనున్న ఇంటర్ జోనల్ క్రికెట్ పోటీలలో పాల్గొనే దక్షిణ మండలం జట్టును ఈ క్రిందివారిని ఎన్నిక చేశారు.

బి. రాధాప్రసాద్ (నెల్లూరు కెప్టెన్) శ్రీధర్(నెల్లూరు) రామమోహన్ రావు (కర్నూలు), మళ్ళబాబు, హరికృష్ణ మూర్తి, వి.ఎస్. గోపాలకృష్ణ(చిత్తూరు) జయప్రకాశ్ (ఋషివాలి) ఆనంద్ (తిరుపతి), వెంకటేశ్వరరావు (గూడూరు) కిశోర్‌బాబు (మచిలీపట్నం) మోహనరావు (శ్రీకాళహస్తి).

ఇంటర్-యూనివర్శిటీ టేబుల్ టెన్నిస్ పోటీలు

తిరుపతి, అక్టోబర్ 15 — నవంబర్ 1 వ తేదీనుంచి మద్రాసులో జరగనున్న ఇంటర్ యూనివర్శిటీ టేబుల్ టెన్నిస్ పోటీలలో తిరుపతి యూనివర్శిటీకి ఈ క్రిందివారు పాల్గొంటారు. జె. రాధాకృష్ణ (ఎస్ వి. మెడికల్ కాలేజి, తిరుపతి, ఎస్. దేవిడ్ సురేంద్ర (గవర్నమెంటు కాలేజి గుంతకల్లు) ఎస్. కె. ప్రభాకర్, సుదాకర్ (ఎ. వి. ఆర్ట్సు కాలేజి-తిరుపతి)

ఈ జట్టు మేనేజర్‌గా కర్నూలు మెడికల్ కాలేజి పిజికల్ డైరెక్టరు శ్రీ డి. సుబ్బారెడ్డి పాల్గొంటారు.

వాగులు వంకలు పొంగి ప్రయాణాలకు అంతరాయం

—హుజూరునగరు ప్రాంతంలో స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హుజూరునగరు, అక్టోబరు 15—నిరంతర భారీ వర్షాలవల్ల నల్లగొండజిల్లా హుజూరునగరు పట్టణం ఇరుప్రక్కల వున్న వాగులు వంకలు పొంగినందున రహదారులు పూర్తిగా బందయి కొల్లేరు ప్రాంతంగా మారినది.

హుజూరునగరు — మిర్యాలగూడెం రోడ్డుమీద వున్న గోపాలపురం రోడ్డు డాం, హుజూరునగరు — జమ్మం రోడ్డు మీద వున్న పైనంపల్లి రోడ్డు డాం ఎప్పుడో నాటి నైజాం కాలంలో నిర్మించినవి. వర్షాలవల్ల ప్రతి సంవత్సరం ఈ రోడ్ల మీదుగా నదులు పొంగుతున్నా ఇంతవరకు ఎటువంటి పంతెనల నిర్మాణం కొనసాగకున్నందున ప్రతి ఏటా రవాణాకు, బస్సుల రాకపోకలకు తీవ్రమైన అంతరాయాలు కలిగి, ప్రజలకు, ప్రయాణీకులకు విపరీతమైన ఇబ్బందులు కలుగుతున్నాయి.

హుజూరునగరుకు గోపాలపురం వాగు రెండుమైళ్ళ మాత్రమే వున్నది. మిర్యాలగూడెం నుంచి బస్సులను కనీసం వాగు వరకు నడిపితే, ఆ రెండు మైళ్ళు నడచి ప్రయాణంతో గమ్యం చేరవచ్చు. కాని మిర్యాలగూడెం బస్సు కండ్రోలదు అందుకు ఇష్టపడడంలేదు. దీనితో ముఖ్యంగా గత వారం రోజులుగా ప్రయాణీకులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రతి సంవత్సరం వాగులు పొంగి, సంబంధాలు తెగిపోతున్న తాలూకా కేంద్రమైన హుజూరునగరు పట్టణానికి ఇరుప్రక్కల రోడ్డు వంతెనలను నిర్మించవలెనని ప్రజలు కోరుతున్నారు.

పోలీసు కాల్పులపై మేజిస్ట్రేట్ — చారణ

నిజామాబాద్, అక్టోబరు15 — బోధన్ తాలూకా బోంగంపేట్ వద్ద కడచిన డిసెంబరు 23 వ తేదీన జరిగిన పోలీసు కాల్పుల గురించి బహిరంగ విచారణను ఈ నెల 18 వ తేదీ జరపవలసినదిగా రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు ప్రభుత్వం ఆదేశించింది.

పోలీసుల కాల్పులు

మద్నూరు తాలూకా తిమ్మానగరు గ్రామశివారులో ఆహార ధాన్యాల దొంగ రవాణాదారులను పట్టుకొనడానికి పోలీసు అధికారులు గత నెల 16 వ తేదీన ఆకస్మికంగా కాల్పులు జరిపారు. దొంగ రవాణాదారులు భయభ్రాంతులై పారిపోయారు.

పోలీసులు తీసిన సందర్భంలో 14 ఒంటెలను, 34 గాడిదలను, ఎద్దును, గుర్రాన్ని, 19 కింటాళ్ళ బియ్యాన్ని స్వాధీనపరచుకొని 20వ తేదీన బహిరంగ హరాజ్ చేయగా వచ్చిన 10,700 రూపాయలను ప్రభుత్వం ఖజానాలో జమకట్టారు.

గ్రామీణ వాలీబాల్ పోటీలు

భోపాల్, అక్టోబరు 15—ఇక్కడ జరుగుతున్న అఖిలభారత గ్రామీణ వాలీబాల్ పోటీలలో ఆయా లీగ్‌పోటీలలో తమిళనాడు, పంజాబ్‌లు గెలిచాయి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor Nandury Ramamohana Rao.



గ్లాక్సోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

ఆటల తరువాత చదువులపై దృష్టిని కేంద్రీకరించేందుకు కావలసిన కొత్త శక్తి కలిగి ఉంటేలా పిల్లలకు విమిషాల్లో తాజాదనాన్ని పదుకూడుస్తుంది గ్లాక్సోస్-డి. దుర్లభమైన గ్లాక్సోస్-డిని పళ్ళరసంలో లేదా పానంతట దానినే తీసుకోవచ్చు. విమిషాల్లో మీకు తగిన శక్తిని సమకూడుస్తుంది.

గ్లాక్సోస్-డి® గ్లాక్సోవారి వస్తువు

ద్వారకా తిరుమల

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము

కళ్యాణ మహోత్సవములు

శ్రీ రాక్షసనామ సం॥ ఆశ్వయుజ శుద్ధం పంగళవారం (14-10-75) ప్రభృతి బహుళ పంగళవారం (21-10-75) వరకు ఏడు రోజులు క్షేత్రంలోని ద్వారకా తిరుమలలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామివారికి పాలు పెరుగుతో అభిషేకము కళ్యాణ మహోత్సవములు జరుపబడును గనుక యాత్రికులు భక్తాగ్రేసరులు విచ్చేయు ప్రార్థన.

13-10-75 : ధ్వజారోహణము; 18-10-75 రాత్రి 10-00 గం. లకు కళ్యాణ మహోత్సవము;
19-10-75 ఉ॥ గం. 9-00 మొదలు గం. 12-00 వరకు పూర్ణాహుతి. పండితోపన్యాసములు;
పాదుకోత్సవము 8-00 గం.లకు మొదలగుని వేద, పంచిత సన్మానసభ, 6-00 గంటలకు రథోత్సవము.
ఉదయం 9-00 గంటలకు వేద, పండితులు యోగ్యతాపత్రములు దేవస్థానము ఆఫీసులో నిచోదు చేసుకొనవలెను.

గమనిక :
గుర్తింపబడిన రిజిస్ట్రేషన్ సంస్థలచే పట్టాలు పొందినవారికి
1. విద్యార్థులకు ఫీజువారికి రు. 30/-లు;
2. స్కూల్ సోదరులకు, ఫీజుపాతికి రు. 15/-లు
3. క్రమవారికి రు. 12/-
4. గ్రామ, రాష్ట్రజనులు రు. 6/-లు
చొప్పున సత్కరింపబడును.

ద్వారకా తిరుమల,
తి. 11-10-1975

డి. యస్. శాస్త్రి,
అసిస్టెంటు కమిషనరు మరియు మేనేజింగ్ ఆఫీసరు.

ఆకాశవాణి

శుక్రవారం, అక్టోబరు 17

విజయవాడ

ప॥ 11-40 సుభాష్ చంద్రబోస్. 12-05 పేక చినమౌలాలి: క్లారినెట్. 1-30 "సాంఘిక, ఆర్థిక రాజకీయ రంగాలలో స్త్రీపాత్ర": ఎ. సత్యవతి ప్రసంగం వేదిక : మనలో రావలసిన మార్పు — కొందరి పురుషుల అభిప్రాయాలు సా॥ 7-10 చేపల పెంపకంలో మెలుకువలు; ఎ జి. శ్రీధర్‌తో సంభాషణ.

హైదరాబాద్—ఎ

ఉ॥ 6-40 సూక్తిమంజరి : పేక జాజర్టిన్. 7-25 చిత్రసీమ. 7.45 రాధ. జయలక్ష్మి : గాత్రం. 8-20 మంచాల జగన్నాథరావు, హార్మోనియం విశ్వనాథం : వీణయుగళం. మ॥ 2-30 "నీడలు" సా॥ 8-30 లలిత సంగీతం : ఎం. రంగనాయకి. 9-15 ఉష్ణరాణి. డి. రామసుబ్బారావు ప్రసంగం. 9-30 దక్షిణప్రాంత సంగీతసభ : ఒంగోలు రంగయ్య: నాదస్వరం.

హైదరాబాద్—బి

ఉ॥ 9-00 కమలాదేవి ధనశ్రీ : గాత్రం, సా॥ 8-35 ఎం. బి. బాబుర్, బేగం అఖ్తర్, మహమ్మద్ యూబాద్. యువవాణి: ఉ॥ 7-05 సద్యుద్ అలీఖాదీద్, 7.50 కథానిక: రచనసనబాద్‌దాద. సా॥ 7-05 "అద్దెఇల్లు" కథానిక రచన: కె. మాధవీలత. "వెరుంతవాళ్ళ" కథానిక రచన : టి. వి. ఎస్. శాస్త్రి.

విశాఖపట్నం

ఉ. 7-25 కె. వి. గోపాలకృష్ణన్: గాత్రం, మ. 12-05 మధుమంజరి.

కడప

ఉ. 7-45 టి. ఆర్. మహాలింగం: వేణువు, సా. 5-30 ఎం. ఎల్. వసంతకుమారి: గానం, 8-30 అద్దెకొంపలోఅద్దె చాట్లు: ఆర్. అనంత పద్మనాభరావు: ప్రసంగం.

మద్రాసు—ఎ

ఉ. 8-20 గుదువాయూర్ పొన్నయ్యర్: గాత్రం. మ. 12-02 ఎస్. కె. ఎక్కిరి స్వామి: నాదస్వరం, 1-30 ఎ. కె. సరోజని ఏట్టాలి: గాత్రం. సా॥ 5-30 ఎస్.కె. ఎక్కిరిస్వామి: గాత్రం.

మద్రాసు—బి

సా. 6-00 పాశ్చాత్యసంగీతం, 8-30 లాల్‌గుడి జి. జయరామన్: వయొలిన్. 9-30 భవిష్యత్తులో విద్యుత్ సాధనంగా విండ్‌మిల్ వినియోగం: కె. వి. చలపతిరావు ప్రసంగం, 10-00 పాశ్చాత్య సంగీతం.

కసిచికర్ల గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 441/74-A1. తేదీ 11-10-75

కృష్ణాజిల్లా, నందిగామ తాలూకా కంచికచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఈ దిగువ పనులు చేయుటకు మరియు వస్తువులు సరఫరా చేయుటకు పంచాయతీ కార్యనిర్వహణాధికారి వారిచేగాని, లేకవారి అనుమతి పొందిన వారిచేగాని తి 24-10-75 తేదీ శుక్రవారము సాయంత్రము 4-00 గంటల వరకు టెండరు దాఖలు చేసిన టెండరు స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 4-30 గంటకు టెండరు దారు సమక్షమున సదరు టెండరు తెరవబడును. డిపాజిట్టు మొదలగు వివరములు ఆఫీసు పనివేళలు కాలములో తెలుసుకొనవచ్చును.

వివరములు	ఎస్టిమేటు రు.	డిపాజిట్టు రు.	పూర్తిచేయు కాలపరిమితి
1. పంచాయతీ కార్యాలయము. భవన నిర్మాణము (రెండవ పర్యాయము)	50 000/-	2,500/-	31-3-76
2 N.H-9 నుంచి (పోస్టాఫీసు) శ్రీ సుధా నరసయ్యగారి యింటి వద్దకు రాతిరోడ్డు చేయుట (రెండవ పర్యాయము)	16,000/-	800/-	31-3-76
3. డీజిల్ వీలుచేరో (80 లీటర్లు) హెచ్ 4.9 ఆ. డెడల్పు 20" ఆ





గమనిక :- "భారతంలో ఒక అమ్మాయి" చిత్రంలోని పాత్రలను బాలలో పోలియుటకు ఏ బాలి సంబంధము లేదనుట గ్రహించి చేకూర్చగలరని మీ అభిప్రాయమును ఈ చిత్ర దర్శకులైన శ్రీ దాసరి నారాయణరావు నెం. 15-B. వెస్ట్ మన్ రోడ్. త్యాగరాయనగర్. మద్రాస్-17 గారికి తెలియచేయగలరు.